# ఈనెల 5, 6, 7, 8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు



**కాకినాడ, జనవరి 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడ నగరంలో పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావనను అభివృద్ధి చేయగలమని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించిన 50 ఏళ్లలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం కృషి చేసిందని, ఎన్నో పోరాటాలను చేసి ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేసిందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం పక్షాన యుటిఎఫ్ నిలబడిందన్నారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగ ధర్మాన్ని ఉపాధ్యాయులు పాటించాలని, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని విద్యార్థులకు నేర్పాలని తెలిపారు. అందుకని ఈ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం నినాదంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని వెంకటేశ్వర్లు తెలియజేశారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జనవరి 5న సీఎం నారా చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభమవుతాయని, వేలాదిగా ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన రావు, ఎన్ అరుణ కుమారి, ఎస్ కిషోర్ కుమార్, టి అన్నారాంలు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తవుతుందని, 12వ పిఆర్సి కమిషన్ ఇంతవరకు నియమించలేదని తెలిపారు. తక్షణం 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు హాజరవుతారని, విద్యారంగం మీద వారి యొక్క అభిప్రాయాలు తెలియజేస్తారని తెలిపారు. సాంస్కృతిక సదస్సు, మహిళా సదస్సు, ఉద్యమ సదస్సుల్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా యుటిఎఫ్ నడక మీద, అది చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం చేయవలసిన కర్తవ్యాలను ఉపాధ్యాయుల విద్యార్థుల హక్కుల్ని కాపాడడం కోసం చేయాల్సిన పోరాటాలను రూపొందించుకుంటామని తెలియజేశారు. ఈ విద్యా సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల రాష్ట్ర మంత్రులు , జిల్లాలో శాసన సభ్యులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలు విజయవంతంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం స్వర్ణోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నాగేశ్వరరావు, టి.రవి చక్రవర్తి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. టీవీ సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవి సాయిరాం, జిల్లా కార్యదర్శులు సిహెచ్. సూరిబాబు, టి. సీతారాం, బి. నూకరాజు, వివి రమణ, ఎన్. గోవిందరాజులు, ఆర్. జయప్రకాష్, పి. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● తాసిల్దారులకు వినతి పత్రాలు అందించిన కాంగ్రెస్





**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శొంఠి నాగరాజు నియోజకవర్గంలోని బంటుమిల్లి కృత్తివెన్ను ఎమ్మార్వో లకు శుక్రవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతి పత్రాలు అందజేశారు. వేల ఎకరాలు ప్రభుత్వ భూములు వైఎస్ఆర్సిపి లో ఉన్నటువంటి ఎమ్మెల్యే ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే ఇద్దరు కలిసి గత పదేళ్లుగా కృత్తివెన్ను మండలంలోని పల్లిపాలెం గ్రామం చిన్న గొల్లపాలెం ఇంతేరు నిడమర్రు గ్రామ రైతులని అన్యాయం చేశారని ఆరోపించారు. చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములన్నీ ఎమ్మెల్యే బినామీలకు అంట కట్టారని ద్వాజమెత్తరు. ప్రభుత్వ అధికారులు దానికి తలవగారని గతంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇప్పుడు ఏది అని నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకుడు శొంఠి నాగరాజు కృతివేను ఎమ్మార్వో అలాగే బంటుమిల్లి ఎమ్మార్వో క్వశ్చన్ చేసి గతంలో ప్రభుత్వ భూమి ఇప్పుడు బినామీ పేర్లకు ఎలా వెళ్ళిందని గతంలో ఉన్న సర్వే నెంబర్లు ఏంటి ఇప్పుడున్న సర్వే నెంబర్లు ఏంటి ఎందుకు ప్రభుత్వం వారి వెంట కట్టారని వాటిపైన ఆర్టీఐ వేసి గతంలో సర్వే నెంబరు ప్రభుత్వ భూమి నుండి ఇప్పుడు ఎందుకు మారిందని ఎవరి పేరులో ఉన్నాయి ఎవరికి ఇచ్చారు రికార్డు రూపంలో ఇవ్వాలని అడగడం జరిగింది. బంటుమిల్లి మండలంలో గత పది సంవత్సరాల నుంచి ఇంటింటికి వాటర్ ఇస్తానని మాయ మాటలు చెప్పి వైసిపి గాని టిడిపి గాని అధికారంలోకి వచ్చారు కానీ వారికి గుక్కెడి మంచినీళ్లు కూడా ఇవ్వలేక పోయారనిఅన్నారు. పక్క నియోజకవర్గాలలో బీచ్ తీరంలో కూడా మంచినీరు ఉన్నాయని బంటుమిల్లి మండలం కృత్తివెన్ను మండలంలో మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్న ప్రజలకి మండలంలో ఉన్న చెరువులు వాటర్ ట్యాంకులు మరమ్మతులు చేయించి వెంటనే ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. ఆలా చేయని పక్షంలో ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే గతంలో ఉన్న ఎమ్మెల్యే ఓట్లు దండుకున్నారు తప్ప ప్రజలను పట్టించుకోలేదని వీరికి మంచినీటి సదుపాయాలు కల్పించకపోతే కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వ అని ఒప్పుకోవాలని అన్నారు. త్వరగా ఆ సమస్యను పరిష్కరించకపోతే షర్మిల రెడ్డి తీసుకొచ్చి బంటుమిల్లి ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర ధర్నాకు దిగుతారని నాగరాజు అన్నారు. ఈ తీరు మార్చుకోకపోతే బంటుమిల్లి కృత్తివెన్ను రైతులతో అలాగే మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలతో రోడ్డు ఎక్కే పరిస్థితి వస్తుందని కొద్ది రోజులు టైంలో రెక్టిపై చేయకపోతే ధర్నాకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. వీరితో పాటు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ అవనిగడ్డ నియోజకవర్గం కన్వీనర్ అందే శ్రీరామ్ మూర్తి మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ మైనార్టీ నాయకులు చాన్ బాషా పెడన నాయకులు మస్తాన్ నంద శ్రీనివాసరావు కట్టనాగేశ్వరరావు మండల అధ్యక్షులు సర్వ సరస్వతి రావు రాంబాబు బొడ్డు మావుళ్లు మరియు కొంతమంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# తైక్వాండో విజేతకు అభినందనలు



**ఉయ్యూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** ఇటీవల డిల్లీలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ఉయ్యూరుకు చెందిన జంపాన సాయి శ్రీవల్లి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నేపధ్యంలో శుక్రవారం ఉదయం స్థానిక గ్రంథాలయంలో సాత్విక్ యోగ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో జంపాన సాయిశ్రీవల్లి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంపాన సాయి శ్రీవల్లి తో పాటు కరాటే లో శిక్షణ ఇచ్చిన శ్రీనివాస్ ను ట్రస్ట్ ప్రెసిడెంట్ సి. హెచ్. వి. వి. కుటుంబరాజు సత్కరించారు. కార్యక్రమంలో .ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు , జి.కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ పులివర్తి శివ కాళిదాసు, ట్రెజరర్ బెజవాడ లక్ష్మీ నాగభూషణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉయ్యూరు నాగరాజ కుమార్ , జాయింట్ సెక్రెటరీ పులిపాక శ్రీనివాసరావు,జెడి ఫౌండేషన్ ప్రతినిధి అనగాని రాంప్రసాద్ ,సాత్విక్ యోగ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# "నూతన" ఉత్సాహంతో ఉత్తమ సేవలందించండి

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పనిచేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఏపీ ఎన్జీజీవో ఎన్టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో ఉద్యోగులది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభివృద్ధిలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికను విడుదల చేసిన నేపథ్యంలో ప్రణాళికలోని లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ జిల్లా ఉద్యోగులు ముందుంటారన్నారు. ప్రగతి విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచారణతో కృషిచేస్తున్నారని.. ఆయన సారథ్యంలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, ఆర్.శ్రీనివాస్, ఎం.గోపాలకృష్ణ, బీవీ రమణ, కె.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాస్, పి.రాజశేఖర్, సీహెచ్ మధుసూధనరావు, ఎస్కే ఖాసిం సాహెబ్, వీవీ ప్రసాద్, టి.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే మహిళలకు చేసిన సేవలు చిరస్మరణీయం

● బీసీ నేత పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్



**మార్కాపురం,జనవరి 3 (వార్తాప్రభ) :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మార్కాపురం బీసీ భవన్ లో జరిగినటువంటి నివాళులర్పించే కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ మాట్లాడుతూ మహిళా వికాసం కోసం తన సతీమణి సావిత్రిబాయి పూలేను విద్యాభ్యాసం చేయించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసినటువంటి జ్యోతిబాపూలే ఆశయాల మేరకు ఈ దేశంలో అనేకమంది మహిళలు విద్యాభ్యాసాన్ని అందుకున్నటువంటి పరిస్థితిని వారు ఉద్ఘాటించారు ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ నాగపూర్ మహానగరంలో మహిళా విద్యాభ్యాసం కోసం 11 పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను ఎక్కువ శాతం మందిని విద్యావంతురాలుగా చేసినటువంటి ఘనత కలిగిన శ్రీమతి సావిత్రిబాయి పూలే అత్యంత పూజనీయులని కొనియాడారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ ఈరోజు దేశంలో మహిళలు ఎంతో ఉన్నతమైనటువంటి స్థానంలో చేరి ఉన్నత విద్యాభ్యాసం చేసి పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారంటే దానికి కారణం 18 శతకంలో సావిత్రిబాయి పూలే గారు చేసినటువంటి కృషి అని చెప్పి తెలియజేశారు. సావిత్రిబాయి పూలే గారికి నివాళులర్పించిన వారిలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు టిపి వెంకటేశ్వర్లు గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్ నాగార్జున గౌడ్ రాంబాబు ముదిరాజ్ కే శివ ప్రకాష్ నాగం రామకృష్ణ యాదవ్ నాగం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కోటికి పడగెత్తిన బలవంతమైన టిడిపి పార్టీ



**విస్సన్నపేట,జనవరి 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో యునైటెడ్ ఇండియా ద్వారా తీసుకున్న టిడిపి సభ్యత్వాలతో బీమా పాలసీలు కోటి దాటటంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లుగా తెలుస్తోంది. కోటి సభ్యత్వాలతో పడగెత్తిన బలవంతమైన పార్టీగా బీమా పాలసీలతో తేటతెల్లమైనట్లయింది. కోటిమంది కార్యకర్తల పార్టీగా తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఘనత సాధించటం జరిగింది. ఓ ప్రాంతీయ పార్టీకి ఈ స్థాయిలో సభ్యులు ఉండటం చిన్న విషయం కాదు. గత అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి వచ్చిన ఓట్లు కోటి యాభై మూడు లక్షలు కాగా ఇప్పుడు కోటి మంది సభ్యత్వం తీసుకున్నారు. ఓట్లు వేసిన వాళ్లంతా సభ్యత్వం తీసుకోవాలన్న రూలేం లేదు కానీ ఈ సారి ఓట్లు వేయని సామాన్య ప్రజలు కూడా టీడీపీ సభ్యత్వం తీసుకోవటానికి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చొరవతో ఇది సాధ్యమయింది అని సర్వత్రా వినిపిస్తుంది. తెలుగుదేశం పార్టీ వ్యవహారాలను ఆయన పథక రచన చేస్తూ జెట్ స్పీడ్ తో చక్కబెడుతున్నారు. కోటి మందికార్యకర్తల పార్టీగా తీర్చిదిద్దడానికి ఆయన వేసిన ప్రణాళికలు భిన్నంగా ఉన్నాయి. ప్రతి కార్యకర్త సంక్షేమానికి భరోసా ఉంటుందని సందేశం పంపటమే కాకుండా ఐదు లక్షల ప్రమాద బీమాను కల్పించారు. ఈ ప్రమాద బీమా ఉండాలంటే ఏడాదికి కనీసం ఐదు వేలు చెల్లించాలి. కానీ వంద రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకుంటేనే ఈ ప్రమాద బీమా లభిస్తుంది. నారా లోకేష్ ఇప్పటికే యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఒక్క ప్రమాద బీమా విషయం తోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేష్ చాలా ఏర్పాట్లు చేశారు. కష్టాల్లో ఉన్న వారికి చేయూత కల్పించటం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నది అందరికీ తెలిసిందే. పార్టీ తరఫున ప్రత్యేకంగా కార్యకర్తల సంక్షేమ ఫండ్ తో కార్యకర్తలను పట్టించుకునే పార్టీగా భరోసా ఉండటం వలననే టీడీపీకి కోటి మంది సభ్యులు గా చేరటం జరుగుతోంది ఇతర పార్టీలు ఇలాంటి సభ్యత్వాలను చేయడానికి సాహసించే పరిస్థితి లేదు అన్నది జగమెరిగిన సత్యమే అని అందరూ అనుకుంటున్నారు.

# తొలి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన మహిళా విద్యావేత్త సావిత్రి భాయి పూలే

● బీసీ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అధ్యక్షతన ఘన నివాళి



**గిద్దలూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** గిద్దలూరు పట్టణం లోని సావిత్రి భాయి పూలే విగ్రహానికి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు, టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ ఆమె తన భర్త జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడిచి తొలి బాలిక పాఠశాలను ప్రారంభించిన మహిళా విద్యావేత్త ,స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని కొనియాడారు చెన్నయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు ,మహిళల విద్యా కోసం కృషి చేసింది అని సావిత్రి భాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుండి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి పడకండ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్మార్ట్ కల్టివేషన్ ప్రాజెక్టు



**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** గుడివాడ లో ఈనెల 2వ తేదీన మంటిసోరి ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో జరిగిన దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన -2025 కృష్ణ జిల్లా స్థాయి లో పెడన పట్టణం లోని బట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థులు కె హేమ శ్రీ వై కె జానుశ్రీ లు బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయిని కె.లక్ష్మి దేవి సారధ్యంలో చేసిన ప్రదర్శన స్మార్ట్ కల్టివేషన్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి కి ఎంపికైంది. ఈ సందర్భంగా మచిలీపట్నం ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్ మండల విద్యాశాఖ అధికారి -2 వై వి హరనాథ్ ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ గారు అభినందనలు తెలిపారు.

# జడ్పీ స్కూల్లో సావిత్రి పూలే జయంతోత్సవం





**కైకలూరు, జనవరి 3 (వార్తాప్రభ) :** సంఘ సంస్కర్త సావిత్రి పూలే జయంతోత్సవం ఘనంగా జిల్లా పరిషత్ పాఠశాల చింతపాడు నుండి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు. భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయిని గా సావిత్రీబాయి పూలే గుర్తింపబడ్డారు. ఆడపిల్లలకు విద్య యొక్క ఆవశ్యకత గురించి ఎంతో కృషిచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏం.సి.సభ్యులు ప్రధానోపా ధ్యాయులు కె .ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు తోపాటు ఉపాద్యాయులు శ్రీనివాస్,వెంకటేశ్వ రరావు, శారదారాణి,రోజారాణి, స్వప్న,మధుమతి, రవి, నగేష్,శంకర్,సుబ్బారావు,నోబుల్ మరియు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల నుంచి రిలీవ్ అయిన శుభం నోఖ్వాల్



**జి.కొండూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా 16 డిసెంబర్ 2024 న స్వతంత్ర ఛార్జ్ తీసుకున్న ట్రైనీ కలెక్టర్ శుభం నోఖ్వాల్ ఈ నెల 3వ తేదీ శుక్రవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారని ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో,కార్యాలయ సిబ్బంది, శుభం నోఖ్వాల్ కు ఘనంగా సెండ్ ఆఫ్ పలికారు.

**ఉత్తమ సచివాలయంగా ఎంపికైన చెవుటూరు గ్రామ సచివాలయం:** శుభం నోఖ్వాల్ తమ ట్రైనింగ్ కాలంలో జి.కొండూరు మండలంలో 2024వ సంవత్సరానికి గాను ఉత్తమ గ్రామ సచివాలయంగా చెవుటూరు గ్రామ సచివాలయం ను ఎంపిక చేసుకున్నారు. ఆ గ్రామ సచివాలయ సిబ్బందికి శుక్రవారం ప్రశంసా పత్రాలను అందజేశారు.

# కొండపల్లి దర్గా ఉరుసు మహోత్సవానికి ఎమ్మెల్యే సౌమ్యకు ఆహ్వానం



**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి బి కాలనీలో గల ""హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా" వారి 428వ ఉరుసు మహోత్సవాలకు దర్గా కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్,నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యను గురువారం రాత్రి ఆహ్వానించారు. ప్రముఖ సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో ఈ నెల 9, 10,11 తేదీలలో సుప్రసిద్ధ "హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా" వారి ఉరుసు మహోత్సవాలలో పాల్గొని బాబా వారి ఆశీర్వాదాలు పొందవలసినదిగా సౌమ్యను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు దర్గా షరీఫ్ జ్ఞాపికను అందజేస్తూ ఎమ్మెల్యే సౌమ్యను దుశ్శాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ ఇమాం జాని,షేక్ ఇస్మాయిల్,ఆరోవ వార్డు ఇన్చార్జి షేక్ ఇమామ్,పట్టణ మైనార్టీ నాయకులు అసీమ్ పాషా,హనీఫ్,రహీం,ఫకీర్ అహమ్మద్, యాకూబ్,మస్తాన్ వలి, నరసింహారావు, నాగేశ్వరరావు (నాగి) తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ అంగన్వాడీ లో కిశోరి వికాసం అవగాహన సదస్సు



**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** పెడన మండలం నందిగామ గ్రామంలో శుక్రవారం నాడు కిశోరీ వికాసం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో బాలిక విద్య అక్రమ రవాణా పోషక విలువలతో కూడిన ఆహారం తదితర అంశాలపై పలువురు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కోటేశ్వరమ్మ ఎం ఎస్ కే శ్రీలక్ష్మి ఏందేమో పెద్దిబోయిన శిరీష వెల్ఫేర్ అసిస్టెంట్ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు వీరారావు మార్కాపురం బిసి భవన్ కు విచ్చేసి జనవరి నెల అయిదవ తేదీన జరుగనున్న హిందూ సమ్మేళనానికి బిసి మిత్రులను ఆహ్వానించిన సందర్భంగా వారు చేస్తున్న కృషిని బి .సి.జాతీయ నాయకులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ అభినందిస్తూ చిరు సత్కారం చేస్తున్న చిత్రం**

**-మార్కాపురం,జనవరి 3 (వార్తాప్రభ) :**

# ఎన్నికల హామీలను నిలబెట్టుకోండి

● వాలంటీర్లకు న్యాయం చేయాలని వాలంటీర్లు భిక్షాటన



**విజయవాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు న్యాయం చేయాలని ఉద్యోగాలు నుండి తొలగిస్తే రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందని వాలంటీర్లు విజయవాడ లెనిన్ సెంటర్లో బిచ్చగాడు నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు , వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ,వాలంటీర్లకు న్యాయం చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని లేకుంటే వాలంటీర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఉగాది పండుగ సందర్భంగా వాలంటీర్లు కు 10 వేలు గౌరవ వేతనం ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చిన సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు. నేడు యూటర్న్ తీసుకోవడం సరికాదని ఎన్నికల సమయంలో ఇచ్చినా హామి మేరకు వాలంటీర్ లకు న్యాయం చేయాలని, బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలకు ఏఐవైఎఫ్ పిలుపు ఇవ్వడం జరిగిందని. తెలిపారు. వరద సహాయక చర్యలలో వినియోగించుకొని నేడు అటెండెన్స్ కూడా వేపించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే వాలంటీర్ల పరిస్థితి రోడ్డున పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి వల్లరాజు, బి నాసాజీ, నాయకులు ఎం సాయి కుమార్, కే కార్తీక్, రంజిత్ యూనియన్ నాయకులు జి. మమత, దమ్ము రమేష్, జిలాని, జహీరుద్దీన్,ఎస్.దుర్గ, పి.నరేష్, ch. కళ్యాణ్, పి.నాగపార్వతి, షైనీ, లావణ్య, భాను. శిరీష, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమను కోరుతు గ్రాండ్ పేరెంట్స్ కు ఉత్తరాలు వ్రాసిన కాకతీయ విద్యార్థులు



**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** తాత, నానమ్మ,అమ్మమ్మల పట్ల ప్రేమాభిమానాలు పెంచాలి అని ఉద్దేశంతో కాకతీయ అపోలో విద్యాసంస్థలు గత కొన్ని సంవత్సరాల నుండి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కు ఉత్తరాలు వ్రాయించటం జరుగుతుందని విద్యాసంస్థల అధిపతి కాపా రవీంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు సంక్రాంతి సెలవులకు తమ గ్రాండ్ పేరెంట్స్ ను ఆహ్వానిస్తూ పెద్ద సంఖ్యలో ఉత్తరాలు వ్రాశారు. మరి కొంతమంది విద్యార్థులు పల్లెలకు వెళ్లి వారి పెద్దలతో గడపాలని మీరు వచ్చి మమ్ములను తీసుకువెళ్లాలని కోరుతూ ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా కాపా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం జరిపే క్రీడా వేడుకల రోజున విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను పిలిచి వారి చేతుల మీదుగా బహుమతులు ఇప్పించడం జరుగుతుందన్నారు. మానవులలో బంధాలు అనుబంధాలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో తమ విద్యార్థులకు తాతయ్యలు,అమ్మమ్మ, నానమ్మల ప్రేమ, ఆప్యాయతల విలువలను తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు రవీంద్రనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ అపోలో విద్యాసంవత్సరాలు నిర్వాహకులు కాపా భారతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే!!

- స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన పోరాట యోధురాలు
- రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు అని రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం సింగరేణి జీడికే ఒకటి, మూడు గనుల ఆవరణలో బీసీ అసోసియేషన్ పిట్ సెక్రటరీ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంధ్యారాణి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....అనేక కష్టాలను ఎదుర్కొని మహిళలకు, వెనుకబడిన వర్గాలకు విద్య అత్యవసరమని గ్రహించి తానే ఉపాధ్యాయురాలు అవతారం ఎత్తి ప్రజలకు విద్యను అందించారని అన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా సమాజం చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, సభ్యులు దేవా చారి, గని మేనేజర్ రమేష్, అన్ని యూనియన్ల పిట్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరెడ్డి



**వలిగొండ: జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ జనవరి 3 (వార్తాప్రభ)** : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల నామా సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టాయిశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంభీపూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యుగంధర్ రెడ్డి.



**కూకట్ పల్లి,జనవరి 3(వార్తాప్రభ):**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి శుక్రవారం గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ దళిత నేత గజనంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి,జనవరి 03. (వార్తాప్రభ)**కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ వహీద్ ఉద్దీన్ మరియు పిట్లం మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హుస్సేన్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు

# ఎన్టీపిసి సోలార్ ప్లాంటులో అగ్ని ప్రమాదం!!

- పేలిన ఇన్వర్టర్ రూములోని బ్యాటరీలు, చెలరేగిన మంటలు
- వ్యాప్తి చెందిన పొగలు, చేరుకున్న ఫైర్ ఇంజన్
- ఉలిక్కిపడిన చుట్టుపక్క ప్రాంత ప్రజలు
- జనావాసాల మధ్య సోలార్ ప్లాంట్ ఎప్పటికైనా ప్రమాద కారకమే
- తక్షణమే ఇతర ప్రాంతానికి ప్లాంటు తరలించాల్సిందే
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని జ్యోతి నగర్లో జాతీయ రహదారి ప్రక్కన గల ఎన్టీపిసి సోలార్ ప్లాంటులో శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించినది. స్టోర్ రూములో ఉండే ఇన్వెర్టర్ బ్యాటరీలు పేలడంతో పెద్ద ఎత్తున శబ్దంతో మంటలు చెలరేగి పొగలు వ్యాప్తి చెందడంతో అక్కడ ఉన్న సిబ్బంది హుటాహుటిన ఫైర్ స్టేషనుకు సమాచారం అందించిన పిదప ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పినట్లు సమాచారం. భారీ శబ్దంతో పేలిన ప్రమాదం పట్ల స్థానిక ప్రజలు భయం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి జనావాసాల మధ్య సోలార్ పవర్ ప్రాజెక్ట్ అవసరంలేదని, ప్రస్తుతం చిన్న ప్రమాదంతో ఊపిరి పీల్చుకున్న, ఇతర పెద్ద ప్రమాదం జరిగి ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించినట్లయితే ఎవరు బాధ్యులు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు ఎన్టీపిసి యాజమాన్యంని ప్రశ్నించారు. జనావాసాల మధ్య ఉన్న ప్రాజెక్టును తక్షణమే మరోచోటికి తరలించాలి అని డిమాండ్ చేశారు. ఆ స్థలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఈఎస్ఐ ఆసుపత్రి, ప్రభుత్వ కళాశాలలు నిర్మించాలని సూచనలు చేశారు.

# అబ్బురపరిచిన బాలల సైన్స్ ప్రాజెక్టులు!!

- భోపాల్ సైన్స్ సదస్సులో సత్తా చాటిన చైల్డ్ సైంటిస్టులు
- నేటి ప్రయోగాలే నవభారత నిర్మాణానికి ప్రారంభపు అడుగులు
- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**మధ్యప్రదేశ్ రాష్ట్రం రాజధాని భోపాల్ లో జనవరి 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరుగుతున్న 31వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అబ్బురపరిచే సైన్సు ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మహేష్ యాదవ్ హాజరై జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... నేటి ప్రయోగాలే నవభారత నిర్మాణానికి ప్రారంభపు అడుగులు అని కొనియాడారు. విద్యార్థి దశలోనే ప్రయోగాలు చేస్తూ చైల్డ్ సైంటిస్టులుగా తమ ప్రాజెక్టులను ప్రదర్శించడం శుభ సూచకం అని అన్నారు. అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉపయోగపడాలి అని ఆకాంక్షించారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ సాంబశివరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ప్రకటనలో వివరాలను తెలిపారు

# వైష్ణవి, భువన ను అభినందించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్



**కుత్బుల్లాపూర్ జనవరి 3 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధి పద్మనగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోకో లో శిక్షణ తీసుకున్న వి. వైష్ణవి, భువన వరంగల్ జిల్లాలో నిర్వహించిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కోకో ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 33 టీంలు పాల్గొన్నారు. వీటిలో హైదరాబాద్ కోకో టీం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇందులో భాగంగా హైదరాబాద్ కోకో టీం లో ఆడిన వైష్ణవి, భువన లను స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, నల్లపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కోమలా దేవి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ లో హైదరాబాద్ తరపున ఆడి విజయం సాధించినందుకు తమకు ఎంతో గర్వకారంగా ఉందని, చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని, వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, అదేవిధంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ ను కూడ అభినందిస్తున్నామని తెలిపారు.

# శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామదేవతల జాతరాలను అంగరంగ వైభవంగా నిర్వహించాం....**



**కుత్బుల్లాపూర్ జనవరి 3 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ గాజులరామారం శ్రీ చిత్తారమ్మా దేవి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....కోరినకొర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులతో పూజలందుకుంటున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ప్రతీయేటా హైదరాబాద్ నగరంలోని నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో గ్రామ దేవతల జాతరలకు పెద్దపీట వేస్తూ అంగరంగ వైభవంగా రాష్ట్రవ్యాప్తంగా జాతరలు నిర్వహించామని అన్నారు. ఇందులో భాగంగానే మేడారం సమ్మక్క - సారక్క జాతర, నాగోబా జాతర లకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రత్యేకమని స్వర్ణోత్సవ వేడుకలలో ముఖ్యంగా జాతర నిర్వహించే ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాటు, టెంపరరీ టాయిలెట్లు వంటి సదుపాయాలను ఏర్పాటుచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకగా, చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, జిహెచ్ఎంసీ ఈఈ కిష్టప్ప, ఎస్ఐ ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# సామాజిక విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే!!

- మహిళ విద్య కోసం అలుపెరుగని పోరాటం
- రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన హర్షనీయం
- కళాశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**సామాజిక విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా. శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..... ప్రతి ఏడాది జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి సావిత్రిబాయి అలుపెరుగని కృషి చేశారని, ఆమె త్యాగాన్ని, సేవలను గుర్తించడం సంతోషకరమైన విషయమని అన్నారు. వేడుకలలో కళాశాల లెక్చరర్లు డాక్టర్ సుబ్బారావు, సవిత, శ్రీదేవి, కిరణ్మయి, ఉషారాణి, జలజ, శ్రీలత, తిరుపతి, నరేష్, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ స్థలం వినియోగంలోకి తీసుకురండి!!

- హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు మెరుగుపరచండి
- ఎస్.టి.పి.లో అవసరమైన సిబ్బందిని కేటాయించండి
- రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అదనపు బాధ్యతల కమిషనర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి కంపెనీ ఓసిపి ఫోర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో కేటాయించిన స్థలంలో డంపింగ్ యార్డ్ వినియోగంలోకి తీసుకురండి అని అధికారులను ఆదేశించారు రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అదనపు బాధ్యతల కమిషనర్ జే.అరుణశ్రీ. ఈ మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాలను పర్యటించారు కమిషనర్. హిందూ స్మశాన వాటికలో చేపట్టిన పనులను వేగవంతం చేసి సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి.) మురుగునీటి శుద్ధి కర్మాగారంలో అవసరమైన మేర సిబ్బంది కేటాయించండి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆమె వెంట మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డివిజనల్ ఇంజనీర్ శాంతి స్వరూప్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...**



**కూకట్ పల్లి,జనవరి3(వార్తాప్రభ):**సావిత్రిబాయి పూలే జయంతి సందర్భముగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే పఠమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించడంలో మరియు సమాజంలో బహిష్కరణకు గురి అయిన భాగాలకు దళిత బహుజన శ్రీ విద్యను అందించడంలో ముందున్నారని, భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలని మరియు ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికలకు పాఠశాలలు ప్రారంభించారని సావిత్రిబాయి పూలేని స్మరించుకుంటూ జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ , పోలేబోయిన శ్రీనివాస్, పసుపులేటి ప్రసాద్ , పాదం సూర్య అంజి ,వెంకట్ , ఆత్మూరి మోహన్, గంట నవీన్,బలిగేపల్లి శంకర్రావు ,సయ్యద్ చాంద్ భాష ,రాజు ,మారుతి , పులగం సుబ్బు,శేఖర్ బాబు, వీర మహిళలు యాళ్ల శిరీష ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి.

**- ఆల్ ఇండియా యాదవ మహాసభలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):**నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన “అల్ ఇండియా యాదవ మహాసభ” స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు.పాండవుల పక్షాన ధర్మం,న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని,యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం,సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్,ఆర్ లక్ష్మణ్ యాదవ్,రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్,బొంతు శ్రీదేవి యాదవ్,ఐలేష్ యాదవ్,రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.






# ఎడిటోరియల్

## షర్మిలమ్మ సందడి లేదేంటమ్మా ?

కొత్త ఏడాది వచ్చింది చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ న్యూ ఇయర్ వేళ ప్రజలకు సందేశం ఇచ్చారు కొత్త ఏడాది అనుభూతులను జనం ముఖంగా పంచుకున్నారు. అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. వచ్చే ప్రతీ రోజూ గొప్పగా ఉండాలని కోరుకున్నారు. ఇక రాజకీయ పార్టీలు నాయకులు అంతా ఈ విధంగా గ్రీట్ చేస్తూ కొత్త ఏడాదిలో అడుగు పెట్టిన వేళ ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సందడి మాత్రం లేకుండా పోయింది అని అంటున్నారు. ఆమె న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పారా లేదా అన్నది కూడా సందేహంగా ఉంది. ఆమె ట్వీట్లు చేస్తూ హడావుడి చేస్తూంటారు. ఆమె పర్యటనలు లేని నాడు కూడా అలా సోషల్ మీడియాలో తన హవా చాటుకుంటూ ఉంటారు. అటువంటిది ఆమె కొద్ది రోజులుగా అలికిడి లేకుండా ఉన్నారని అంటున్నారు. వాట్ హాపెండ్ అన్నది కూడా ఒక చర్చగా ఉంది. అసలు ఏమి జరిగింది అన్నది కూడా ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు ఆమెకు దూరంగా ఉన్నారని వార్తలు ఒక వైపు ఉంటే ఆమెను పీసీసీ చీఫ్ పదవి నుంచి తప్పిస్తారు అని మరో వైపు పుకార్లు షికారుగా వ్యాపిస్తూ వచ్చాయి. ఇంకో వైపు వైసీపీ కాంగ్రెస్ తో దోస్తీ కడుతుందని ఏపీ కాంగ్రెస్ కి కొత్త చీఫ్ వైసీపీ కోరుకున్న వారే వస్తారని కూడా ప్రచారాలు అదో మాదిరిగా జరిగిపోయాయి. ఇక క్రిస్మస్ రోజున వైఎస్ జగన్ వైఎస్ విజయమ్మ ఎంతో అనుబంధంతో అప్యాయతతో ఉన్న ఫోటోలు అంతా చూశారు. యావత్తు వైఎస్ ఫ్యామిలీ అంతా జగన్ వెంట ర్యాలీ అయి గ్రూప్ ఫోటోలతో హల్ చల్ చేసిన సందర్భాన్ని చూశారు. ఇవన్నీ చూసిన మీదట వైఎస్ షర్మిల రియాక్షన్ ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా సాగింది. అయితే కొత్త ఏడాదికి కొద్ది రోజుల ముందు నుంచే షర్మిల ట్విట్టర్ హ్యాండిల్ పెద్దగా సౌండ్ చేయడం లేదు అని అంటున్నారు. ఆమె ఇటీవల కాలంలో పెట్టిన ట్వీట్ అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఉంది. కర్నాటకో స్టీల్ ప్లాంట్ ని ఆదుకున్న కేంద్రం ఏపీలో ఎందుకు విశాఖను ప్రైవేట్ పరం చేస్తోంది అని ఆమె ప్రశ్నిస్తూ కూటమి నేతలకు ప్రభుత్వానికి ప్రశ్నలను సంధించారు.ఆ తరువాత అయితే పెద్దగా ట్వీట్లు లేవు అని అంటున్నారు మరి కొత్త ఏడాదిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రణాళికను షర్మిల ఎపుడు చెబుతారు ఏమిటి అన్న చర్చ కూడా ఉంది. ఏది ఏమైనా షర్మిల వ్యూహాత్మకమైన మౌనం పాటించారా లేక కావాలనే అలా ఉన్నారా అన్న చర్చ సాగుతోంది. ఆమె మళ్లీ యాక్టివ్ అవుతారని అవాలని కోరుకున్న వారూ ఎంతో మంది ఉన్నారు ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద గొంతు చేసుకుని మాట్లాడే షర్మిల 2025లో ఏ రకమైన యాక్షన్ ప్లాన్ తో వస్తారో అని అంతా వేచి చూస్తున్నారు.

## యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మోడల్ పేపర్స్ పంపిణీ



**చేజర్ల జనవరి 03 (వార్తాప్రభ)** మార్చి 2025లో జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరగు విద్యార్థుల ఉపయోగార్థం ఏడు పేపర్ల విధానంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాఖ ప్రచురించబడిన మోడల్ టెస్ట్ పేపర్లను ఎన్ఆర్ఐ గణపతిరెడ్డి మరియు ఆళ్వారుశెట్టి చెంచురత్నం జ్ఞాపకార్థం వీరి సతీమణి రత్నమ్మ అందించిన ఆర్థిక సహాయంతో చేజర్ల మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కలిపి దాదాపు 250 మందికి 20,000 వేల రూపాయల విలువ గల మోడల్ టెస్ట్ పేపర్స్ ను యు.టి.ఎఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మరియు మండల నాయకులు ఎన్.రమణయ్య జి.సుబ్రమణ్యం ఎం.రవిబాబు ఆర్. వి.కృష్ణారెడ్డి ఎ.సుబ్రమణ్యం ఎన్.బుజ్జయ్య ఆర్.పోలయ్య యు.శ్రీరాములు ఏ.రమేష్ బి.సునీల్ కుమార్ ప్రసాద్ రెడ్డి మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హైమావతి రమేష్ సరోజ్ కుమార్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## కోతుల దాడిలో నాలుగేళ్ల బాలుడికి గాయాలు



**ఇబ్రహీంపట్నం, జనవరి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కోతుల దాడిలో ఓ బాలుడు గాయపడ్డాడు. ఈ సంఘటన కొండపల్లి కొల్లి ఆదినారాయణ స్ట్రీట్ లోని క్లబ్ వెనుక రోడ్డులో శుక్రవారం జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం బంక కాంతారావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య, కుమార్తె (5), కుమారుడు కౌశిక్ (4) ఉన్నారు. శుక్రవారం పిల్లలను ఇంటి వద్ద ఉంచి భార్యాభర్తలు పనిమీద బయటకు వెళ్లారు. కుమార్తె బయట ఆడుకుంటుంది. కుమారుడు కౌశిక్ (4) ఇంట్లో ఉన్నాడు. ఆ సమయంలో ఇంట్లోకి ప్రవేశించిన కోతులు కౌశిక్ పై దాడి చేసి గాయపరిచాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బాలుడిని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కలం సందేశం

మంచిదైతే ఆశయము
అదే అభినందనీయము
సొంతమైతే విజయము
పల్లవించు ఆనందము
తెచ్చిపెట్టు క్రమశిక్షణ
అపారమైన గౌరవము
జీవితాలకు రక్షణ
చివరికదే ఆదర్శము
దిద్దుకుంటే జీవితము
జరుగుతుందోయ్! అద్భుతము
లేకుంటే సమాజాన
చూపుతుందోయ్! ప్రభావము
హద్దులేని జీవితాలు
చిరిగిపోయిన కాగితాలు
దారము తెగిన పతంగులు
నాశనమే కుటుంబాలు



ఇది అక్షర సందేశము
పాటించమని ఆదేశము
ఆచరిస్తే క్షేమము
లేకపోతే పతనము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

## గంజాయిని అరికడతామన్న హోమ్ శాఖ మంత్రి ప్రెస్ మీట్లు కే పరిమితం

- నగరంలో మద్యం మత్తులో పెరుగుతున్న అరాచకాలు
- మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ధ్వజం





**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 38వ డివిజన్ లోని కొట్టేటి కోటయ్య వీధిలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాలకు, ఇంటికి నిప్పు అంటించి తగలబెట్టారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటన పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి కొట్టేటి కోటయ్య వీధిలో మందు మరియు గంజాయి మత్తులో ద్విచక్రవాహనాలను, ఇంటిని దుర్మార్గంగా గంజాయి మరియు మద్యం మత్తులో తగలబెట్టారన్నారు. బండ్లు, అప్పు చేసి నూతనంగా నిర్మించిన ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయిందని సామాన్లు మొత్తం తగలబడిపోయాయని అన్నారు. తరుచుగా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు చెప్పారన్నారు. మద్యం తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేయడం యువత చెడిపోవడానికి దోహదపడుతుందని, సమాజంలో ఇటువంటి సంఘటనలన్నీ చోటు చేసుకుంటున్నాయన్నారు. గంజాయి అరికడతామని హోం మంత్రి ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారని అన్నారు. అర కొర జీతాలతో జీవనం సాగించే ప్రాంతమని కొన్ని బండ్లకు ఇన్సూరెన్స్ లు కూడా లేవని నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయని, రాష్ట్రంలో లా అండ్ ఆడార్ సరైన పద్ధతిలో అమ్మలు చేయాలనీ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పోలీసులు చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. వాహనాలను దగ్ధం చేసిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించి శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని కోరారు.

## ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొండి.

### వాలంటీర్లకు న్యాయం చేయాలని వినూత్న రీతిలో వాలంటీర్లు భిక్షాటన



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ ఏ ఐ వై ఎఫ్ ఆద్వర్యంలో వాలంటీర్లకు న్యాయం చేయాలని ఉద్యోగాలు నుండి తొలగిస్తే రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందని వాలంటీర్లు విజయవాడ లెనిన్ సెంటర్లో శుక్రవారం భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు , వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ,వాలంటీర్లకు న్యాయం చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే వాలంటీర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఉగాది పండుగ సందర్భంగా వాలంటీర్లు కు 10 వేలు గౌరవ వేతనం ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చిన సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు . నేడు యూటర్న్ తీసుకోవడం సరికాదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు వాలంటీర్ లకు న్యాయం చేయాలని, బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలకు ఏ ఐ వై ఎఫ్ పిలుపు ఇవ్వడం జరిగిందని. తెలిపారు. వరద సహాయక చర్యలలో వినియోగించుకొని నేడు అటెండెన్స్ కూడా వేపించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే వాలంటీర్ల పరిస్థితి రోడ్డున పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి వర్లరాజు, బి నాసాజీ, నాయకులు ఎం సాయి కుమార్, కే కార్తీక్, రంజిత్ యూనియన్ నాయకులు జి. మమత, దమ్ము రమేష్, జిలాని, జహీరుద్దీన్,ఎస్.దుర్గ, పి.నరేష్,సి హెచ్ కళ్యాణ్, పి.నాగపార్వతి, షైనీ, లావణ్య, భాను. శిరీష, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరూ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

- టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే ను మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా అన్నారు. బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేఎల్ రావు నగర్ లోని రాకేష్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఈ వేడుకలలో టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా విశ్రాంత ఐపీఎస్ అధికారి యన్ రవీంద్రబాబు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మసాని సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరిశ్రీరామ్ పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ సామాజిక బాధ్యత లో భాగంగా మహిళల సకల హక్కుల కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను బాలికలు, మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి పూణేలో మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందించారని కొనియాడారు. ఎన్నో విమర్శలు, దాడులను ఎదుర్కొంటూనే బాలికల్ని, మహిళలను చైతన్య పరిచారన్నారు. కులమత భేదాలకు అతీతంగా లక్ష్యసాధన కోసం కృషిచేసిన సావిత్రిబాయి పూలేను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉండాలి రవీంద్రబాబు**

విశ్రాంత ఐపీఎస్ అధికారి రవీంద్ర బాబు మాట్లాడుతూసాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని , అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతులపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారుఅనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన పిల్లా విజయలక్ష్మి, యన్ సీతా కుమారి, కొండిపర్తి విజయలక్ష్మి, పొట్నూరి పావన పల్లవి, చలమాల పద్మావతి లను సన్మానం చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యన్ వి రావు, కార్యదర్శి నమ్మి అప్పారావు, అతిథులు బుద్దా నాగేశ్వరరావు, కూరపాటి కోటమరాజు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, (చంటి) గుర్రంకొండ, నాగోతీరామారావు, దీటి ప్రభుదాస్, ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య,కుర్మాచారి, రాధా కుమారి, బి ఎస్ కే పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి, గడ్డిపాటి కిరణ్ చంద్రగిరి రాధా తదితరులు పాల్గొన్నారు.

## దళవాయ్ సుబ్బరామయ్య హైస్కూల్లో ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుని దినోత్సవం గా శుక్రవారం దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యాధరపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను మిగిలిన ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆనాటి పరిస్థితులలో కూడా సమాజ పరిస్థితులను ఎదిరించి తన చుట్టూ ఉండే అనేకమంది అట్టడుగు వర్గాల వారికి చదువు చెప్పటం ఆదర్శనీయం. ఆవిడ చదువు చెప్పటమే కాక సమాజంలో ఆనాడు ఉన్నటువంటి మూఢవిశ్వాసాలపై కూడా ప్రజలలో అవగాహన కల్పించారు. భర్త అడుగుజాడలలో సమాజ సేవకై జీవితాన్ని అర్పించారు. వారి సేవల ఫలితమే నేడు మహిళలు అనేక రంగాలలో ముందంజలో ఉన్నార న్నారు. పాఠశాల ఉపాధ్యాయు లందరికి జ్ఞాపికలుగా మొక్కలు అందించి అభినందించారు. మహిళా ఉపాధ్యాయుని ఎం శారద మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వంటి మహిళలు చేసిన త్యాగాల వల్లనే ఎంతోమంది స్ఫూర్తి పొందారని, ఆవిడ బాటలోనే మేము కూడా అలాగే బోధిస్తామని అన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుని అన్నపూర్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నిజంగా గొప్ప సంఘసంస్కర్త. అలాంటివాళ్లు మనకు నేడు కనపడరు. అలాంటి సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుని దినోత్సవం గా సంతోషమన్నారు.

## డెఫ్ అండ్ డెంబ్ పిల్లలతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్న నగర పోలీస్ కమీషనర్ రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సరం – 2025 సందర్భంగా నగరంలోని అన్నమ్మ స్కూల్ ఫర్ హియరింగ్ అండ్ ఫిజికల్లి హ్యాండి క్యాప్డ్ , బేబీ కేర్ సెంటర్ పిల్లలతో కలిసి నగర పోలీస్ కమిషనర్ కేక్ కట్ చేసి వారితో కాసేపు సరదాగా మాట్లాడారు.అనంతరం వారికీ శుభాకాంక్షలు తెలిపారు .

## ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక విప్లవకారిని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సృజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 25 మంది మహిళలకు చీరలు పంపిణీ మరియు పండ్ల పంపిణీ చేశారు. అసోషియేషన్ అధ్యక్షులుఎస్పీ శేషగిరిరావు మాట్లాడుతూ చిన్నవయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిన వారి ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి, ఆనాడు బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్య అందని ద్రాక్షగా ఉన్న పరిస్థితుల్లో ప్రత్యేకంగా మహిళల కోసం పాఠశాలలను ఏర్పర్చి విద్యావంతులను చేసిన మహానుభావురాలు శ్రీమతి సావిత్రిబాయి పులే అని ,ఆనాటి దురాచారాలైన సతీసహగమనం, వితంతు మహిళలకు ఆసరా కల్పించుకోవడానికి అనేక కార్యక్రమాల నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ.శేషగిరిరావు, టిడిపి డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, పి. నాగభూషణం, హెచ్.పీ కాలనీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కార్యదర్శి దాసర. బుజ్జి, ఏవీఎస్ఎన,ప్రసాద్ బి పూర్ణయ్య పాల్గొన్నారు.

## ట్రైబల్ విజన్ -2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ట్రైబల్ విజన్ –2025 క్యాలెండర్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సొంగాసంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు దాములూరి మధుసూధన రావు , బి.నరేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**చేజర్ల జనవరి 03 (వార్తాప్రభ)** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా యుటిఎఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆదూరుపల్లి ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ డం జరిగింది.ఈ సంధర్భంగా సావిత్రిబాయి పూలే గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు యుటిఎఫ్ నాయకులు మహిళా ఉపాధ్యాయులు ఆమె గొప్పతనాన్ని గురించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషి మహిళలకు అందించిన సేవలను వివరించడం జరిగింది.నేటి బాలికలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది.మహిళా ఉపాధ్యాయులకు చిరు కానుకలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ నాయకులు రవిబాబు రమణయ్య ఏ సుబ్రహ్మణ్యం జి.సుబ్రహ్మణ్యం బుజ్జయ్య శ్రీరాములు పోలయ్య షరీఫ్ శ్రీనివాసులు రెడ్డి సునీల్ విజయలక్ష్మి టిఎన్ కామాక్షి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ కెరటాలు 2025 ప్రారంభం

## ● విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతకు దోహదం యువ కెరటాలు





**మచిలిపట్నం జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)** భావితరాల భవిష్యత్తుకు నాంది యువ కెరటాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల, ఈ డబ్ల్యూ ఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత అన్నారు కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్స్ లో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న యువ కెరటాలు రెండు రోజుల కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులు, యువతలో దాగి ఉన్న స్కిల్స్ వెలికి తీయడానికి యువ కెరటాలు దోహదం చేస్తుంది, గత 14 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుంటామన్నారు. 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్స్ డెవలప్మెంట్, టెక్నాలజీ అభివృద్ధికి కృషి చేస్తుండగా, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని, మెగా పేరెంట్స్ డే నిర్వహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం, రేపటినుండి జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక క్రీడల వంటి కార్యక్రమాలలో పాల్గొనేలా చేయడంతో వారిలో స్కిల్స్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం 20 లక్షలు ఉద్యోగాలు కల్పించాలని కృషి చేస్తున్నది అన్నారు విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తు బాగుంటుందన్నారు. మచిలీపట్నంలో ఉన్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని, మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారి ఆకాంక్ష నెరవేర్చాలని సూచించారు. గంజాయి వంటి జీవితాలను సర్వనాశనం చేస్తాయని, ఈ అంశంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ 2009 సంవత్సరంలో 500 మందితో ప్రారంభించిన యువ కెరటాల కార్యక్రమానికి నేడు 13,000 మంది విద్యార్థులు విచ్చేసారని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను, సమర్థతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు. కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ మాట్లాడుతూ మంత్రి గారికి చాలా ఇష్టమైన కార్యక్రమం అన్నారు. పాఠశాలల పిల్లలు సెల్ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు కెరీర్ పరంగా ఏ కోర్సు చదవాలి గైడ్ చేస్తామన్నారు. స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటవిడుపుగా ఎక్స్ట్రా కర్యుక్యులర్ ఆక్టివిటీస్ లో పాల్గొనాలని, కష్టపడితే ఏదైనా సాధ్యం అన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ శ్రీనివాస్ విచ్చేసి మంచి గజల్స్ ఆలపించారు. యువ కెరటాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, యువతకు దశ దిశ నిర్దేశం చేసి, వారిలో స్ఫూర్తినింపాలని మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. తొలుత నాట్యచార్యులు డాక్టర్ చింత రవి బాలకృష్ణ టీం కూచిపూడి బృంద నృత్యం, నూజివీడు త్రిపుల్ ఐటీ విద్యార్థులు యోగాతో వందేమాతరం నృత్య ప్రదర్శన అలరించాయి. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. జిల్లా మత్స్యశాఖ వివిధ రకాల చేపలతో ఎక్వేరియం, సమగ్ర శిక్ష, విద్యాశాఖ, ఐసిడిఎస్, మెప్మా జలవనరుల శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసింది. స్థానిక డి ఎం ఎస్ ఎస్ విహెచ్ ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ షో, జన విజ్ఞాన వేదిక సైన్స్ షో ఏర్పాటు చేశాయి. మెప్మా పిడి పి సాయిబాబు, డిఇఓ పీవీ రామారావు, ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాల సమన్వయం, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, తలారి సోమశేఖర్, మాదివాడ రాము, బత్తిన దాసు, కొల్లు ఫౌండేషన్ ప్రతినిధులు కొల్లు పునీత్ చంద్ర, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వైద్య కళాశాల లో భవన నిర్మాణ కార్మికుడికి గాయాలు



**మచిలిపట్నం జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)**మచిలీపట్నం పింగళి వెంకయ్య మెడికల్ కళాశాలలో నూతన భవన నిర్మాణాలలో వివిధ బ్లాకులను నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు నిర్మాణ పనులలో ఉన్న గోడ కూలి భవన నిర్మాణ కార్మికుడు మహీన్ పై పడి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన భవన నిర్మాణ కార్మికుడు చత్తీస్గడ్ కు చెందిన వ్యక్తి. నిర్మాణ రంగంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ మచిలీపట్నం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలలో పనిచేస్తున్నాడు. గోడ కూలి కాళ్ళ పై పడటంతో గాయపడిన వ్యక్తిని హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో చికిత్స అందించిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యులు మెరుగైన చికిత్సకు సిఫార్సు చేశారు. రెండు కాళ్లు విరిగి ప్రధాన నరాలలో నుండి రక్త స్రావం ఎక్కువ కావడంతో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి వైద్యులు ప్లాస్టిక్ సర్జరీ, వ్యాక్సికల్ చికిత్స కోసం విజయవాడ కు తరలించాలి అన్నారు. విజయవాడలో వైద్యులు ప్లాస్టిక్ సర్జరీ , వ్యాక్సికల్ సర్జరీ చికిత్సకు సంబంధించిన నిపుణులు ఉండటం తో కేసును విజయవాడకి రిఫర్ చేశారు.

## లలితా నగర్ లో డ్రోన్ స్ప్రే తో పురుగు మందులు పిచికారి



**కలువాయి జనవరి 3 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో ప్రస్తుతం వరి అధిక మొత్తములో సాగు చేయంబడినది. కావున డ్రోన్ స్ప్రే తో పురుగు మందులు పిచికారి చేసే విధానాన్ని లలితానగర్ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వి.ప్రతాప్ ఆద్వర్యం లో ప్రారంభించారు. పురుగు మందులు పిచికారీ చేయడాని కి కూలీలు కోరత మరియు అధిక డిమాండ్ ఉన్న కారణాల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి మండలానికి 80 శాతం రాయతీతో ఒక రైతు గ్రూప్కి అందజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక ఎకరాకు 7 నిమిషాల వ్యవధీలో 10 లీటర్లు పురుగు మందు పిచ్చికారి ఈ డ్రోన్ చేస్తుందని తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో అధిక విస్తీర్ణాన్ని పిచికారీ చేయుటకు ఈ డ్రోన్స్ ఉపయోగ పడతాయని తెలిపారు. ఎకరాకు 300 రూపాయల ఖర్చుతో డ్రోన్ పిచికారి చేయడానికీ వసూల్ చేస్తున్నారని తెలిపారు. డ్రోన్ స్ప్రేలో 20 శాతం నానో యూరియా కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చునని ప్రస్తుతం ఉన్న యూరియా లభ్యతను బట్టి స్ప్రే చేసుకున్నట్లు అయితే మంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయశాఖ అధికారి తెలిపారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, జనవరి 03(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఎం.సుహాసిని మాట్లాడుతూ నేడు మహిళా లోకం సుఖశాంతులతో, ఆర్థిక స్వాతంత్ర్యంతో బలంగా ఎదగడానికి సావిత్రిబాయి పూలే త్యాగాలే కారణమన్నారు. ఆమె సంస్కరణ ద్వారా బాలికలకు చదువు అందించి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని చెప్పారు. సావిత్రిబాయి పూలే పోరాటాల స్ఫూర్తితో అణిచివేతలను నిర్భయంగా ఎదిరించాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పీడీ రిజ్వానా, తెలుగు పండిట్ శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటాం.

## తక్షణ సాయం కింద రూ.50 వేలు అందించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు



**మచిలిపట్నం జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో జరుగుతున్న పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్ లో పరుగు పందెంలో అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించిన ధారావత్ చంద్రశేఖర్ (25) కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయం కింద గిరిజన, పోలీస్ శాఖల తరపున రూ .25 వేలు చొప్పున మొత్తం రూ.50 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. మచిలీపట్నం నుంచి మృతుడి స్వగ్రామానికి భౌతికాయాన్ని తరలించేందుకు అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ.కొండూరు మండలం, జీలకొండ గ్రామానికి చెందిన దారావత్ చంద్రశేఖర్ మరణం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఎంతో భవిష్యత్తు కలిగిన ఆ యువకుడు మరణించటం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ కమిషన్ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా ఎస్టి కమిషన్ సభ్యుడిగా తగిన కృషి చేస్తామని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అంతకుముందు ఆయన స్థానిక బెల్ గెస్ట్ హౌస్ లో అదనపు ఎస్పి వివి నాయుడు, బందరు ఆర్డీవో కే స్వాతి, తహసిల్దార్ మధుసూదనరావు, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి తదితర అధికారులతో యువకుడి మరణానికి గల కారణాలు తదితర అంశాలపై చర్చించారు. బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్, గిరిజన ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు భుక్యా సమీర్ నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఇస్లావత్ హనుమంతు నాయక్, బి వాసు నాయక్, గిరిజన సంఘాల నాయకులు తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

# హెూమ్ గార్డు నుండి ప్రయాణం.... ఏ ఎస్ ఐ స్థాయిలో స్వచ్ఛంద పదవీ విరమణ

● పోలీసుగా విధినిర్వహణ లో 70 అవార్డులు రివార్డులు ● సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న ప్రజా శ్రామికుడు ● విశ్రాంత ఏ ఎస్ ఐ అన్నాబత్తుల శరబందిరావు ఎందరికో ఆదర్శనీయుడు





**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెూమ్ గార్డు గా జీవన పోరాటం ప్రారంభించి తన ప్రతిభతో కానిస్టేబుల్ గా అంచెలంచెలుగా ఏ ఎస్ ఐ స్థాయిలో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన అన్నాబత్తుల శరబందిరావు జీవన పోరాటం ఎందరికో ఆదర్శమని ఆయన సహచరులు కొనియాడారు. సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన ఆయన విశ్రాంత జీవితం సాఫీగా సాగాలని ఆయన అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. నలుగురు అన్నదమ్ముల్లో ఆఖరి వాడిగా పుట్టిన శరబందిరావు తండ్రి వెటర్నరీ. డిపార్ట్మెంట్లో పనిచేశారు. శరబందిరావు హెూమ్ గార్డ్ గా 1983.లో జీవన పోరాటం మొదలు పెట్టారు. 1989 వరకు హెూమ్ గార్డుల గానే పని చేసిన ఆయన 1989లో కానిస్టేబుల్ గా జాయినైయారు. 2013లో హెడ్ కానిస్టేబుల్ గా 2019లో ఏఎస్ఐ గా ఇప్పటివరకు పని చేశారు. 70 రివార్డులు తన ఖాతాలో జమ చేరుకొన్నారు. ఒక సేవ పథకం ఉన్న ఆయన ఎటువంటి రిమార్కు లేదు సేవ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ లో ఒక డాక్టర్ రేటు పొందారని ఆయన మిత్రులు వివరించారు. ఇందిరా ప్రియదర్శిని జాతీయ అవార్డు గ్రహీత ఐన అన్నాబత్తులను ఎన్టీఆర్ అవార్డు కూడా వరించింది. 37 సంవత్సరాల సర్వీసు కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు హెూమ్ గార్డ్ ఆరు సంవత్సరాలు మొత్తం 43 సంవత్సరాలు సర్వీసున్న ఆయన లైన్స్ క్లబ్ లో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపట్టారు. కోవిడ్ టైంలో. బియ్యం కూరగాయలు, మాస్క్ లు ప్రజలకు అందించారు. సామాజిక సేవలు, కుటుంభ భద్రత రెండు కళ్ళు గా భావించిన ఆయన్ని ఎందరికో ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. విజయవాడ నగర పోలీసులు కమిషనర్ రాజశేఖర్ బాబు సమక్షంలో పోలీసుల ఆనవాయితీ ప్రకారం శరబందిరావు స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. ఆయన కు సి పి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

## హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదు

### - ఇబ్రహీంపట్నం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**ఇబ్రహీంపట్నం, జనవరి 03(వార్తా ప్రభ ప్రతినిధి):–** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానా విధిస్తామని ఇబ్రహీంపట్నం పోలీసులు హెచ్చరించారు. స్థానిక రింగ్ సెంటర్, గుంటుపల్లి సెంటర్లలో సీఐ ఎ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలను శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. వాహనచోదకులను నిలిపి రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై ఫోకస్ పెట్టి జరిమానాలు విధించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనచోదకులే రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. వాహన చోదకులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు యు.పాపారావు, ఫణీందర్, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 195 సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పుట్టపర్తి జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)**ఓబుళదేవరచెరువు మండలంలోని కొండకమర్ల పాఠశాల యందు జెవివి ఆధ్వర్యంలో శుక్రవారం 195వ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్, హెచ్. ఎం నాగరాజు మాట్లాడుతూ భారత దేశ సంఘసంస్కర్తలలో సావిత్రిబాయి పూలే అగ్రగణ్యురాలని కొనియాడారు.

## కష్ట కాలంలో ఉన్న ఆడబిడ్డకు అండగా ఉన్న...... చిటికిన వెంకటేశ్వరమ్మ

### ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు.



**మచిలిపట్నం జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)**మేయర్ అధికారం దుర్వినియోగంపై ప్రముఖ వార్తా పత్రికలో వచ్చిన కథనంపై స్పందిస్తూ మేయర్ చిటికేనా వెంకటేశ్వరమ్మ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మా నాయకుడు పేర్ని వెంకట్రామయ్య నాని సతీమణి పేర్ని జయసుధ మేయర్ వాహనంలో రావడం పై వివాదాస్పదంగా రాసిన కథనాన్ని ఖండించారు. తాను అధికార దుర్వినియోగానికి ఏనాడు పాల్పడలేదని అన్నారు. కష్ట కాలంలో ఉన్న ఆడబిడ్డకు అండగా ఉన్నానని అన్నారు. మా నాయకుడు భార్య జయసుధ తో పాటు ఆ వాహనంలో నేను కూడా ఉన్నానని మేయర్ వివరించారు. కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నామని ఎవరు ఎలా ఉంటారో మాకు తెలుసు అని అన్నారు. మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కొల్లు రవీంద్ర నా భర్తను నాకు కాకుండా చేసారు. మా నాయకుడి కుటుంబం పై కూడా కొల్లు రవీంద్ర కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పేర్ని నాని అవినీతికి, అక్రమాలకు పాల్పడే నాయకుడు కాదు అని అన్నారు. కొల్లు రవీంద్ర మహిళలపై కూడా కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నాడని ఇప్పుడిప్పుడే మహిళలు ఎదుగుతున్నారని ఇలాంటి కక్ష సాధింపు కు పాల్పడితే మహిళలు రాజకీయాలకు దూరం అవుతారని అన్నారు. బియ్యం మాయం కేసులో విచారణ నిమిత్తం పేర్ని జయసుధను పోలీస్ స్టేషన్ కి పిలిపించడం పోలీసులకు కొల్లు రవీంద్ర డైరెక్షన్ ఇస్తున్నారని ఇది కక్ష సాధింపులకు పాల్పడటమేనన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నాగేశ్వరమ్మ,తొమ్మిదవ డివిజన్ కార్పొరేటర్ వాసంశెట్టి వాణీ, పదవ డివిజన్, ఏడవ డివిజన్ ,12వ డివిజన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ మొదటి ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త, సావిత్రిబాయి పూలే జయంతి మహెూత్సవం పురస్కరించుకొనశుక్రవారం వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్లో వేడుకలు ఘనంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన అపూర్వమైన సేవలు కొనియాడారు. ఆమె విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యం అవుతుందని తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి 1848 జనవరి 1న మొట్టమొదటి బాలికల పాఠశాల ను పూణే లో ప్రారంభించారనికులమతాలకు అతీతంగా సమాజ సేవచేసిన మహెూన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని విద్యార్థులకు తెలియజేసారు. భారతదేశం లోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీల విద్యాభివృద్ధి కృషి చేసిన తొలి మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. అనంతరం స్కూల్ లో విద్యా సేవలను అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికి ఆత్మీయ సత్కారం చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో కఠారి జ్యోత్స్న, బురాడ నాగమణి, షాలిని,ప్రసన్న,రేష్మా, ఉషారాణి, ముంతాజ్, ఫర్హాన, సువర్ణ,జబీనా లను సత్కరించారు.

## మల్లవల్లి రైతుల హౌజ్ అరెస్ట్ పై మల్లాది విష్ణు ఫైర్




**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి రైతులను హౌజ్ అరెస్ట్ చేయడంపై వైసీపీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తీవ్రంగా స్పందించారు. వందలాది మంది పోలీసులు గ్రామాన్ని మోహరించడంపై నిప్పులు చెరిగారు. పచ్చని పొలాలను ప్రభుత్వానికి ఇచ్చిన రైతులను ఈ ప్రభుత్వం సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తూ.. హౌజ్ అరెస్ట్ లు చేయడం దుర్మార్గమన్నారు. ఏపీఐఐసీ పారిశ్రామికవాడ భూసేకరణలో నష్టపరిహారం అందని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకానీ పంటలు పండించే రైతుపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో గత తెలుగుదేశం హయాంలోనే ఏపీఐఐసీకి ఇక్కడి రైతులు భూములు అప్పగించారని గుర్తుచేశారు. కానీ పరిహారం అందించకుండా రైతులను కూటమి సర్కారు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా రైతులకు కులాలు, పార్టీలను ఆపాదిస్తూ.. పరిహారం చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ప్రాంత రైతులకు న్యాయం చేస్తానని మల్లవల్లి పర్యటన సమయంలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. న్యాయం చేయడమంటే బలవంతంగా భూములు లాక్కోవడమేనా..? సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే మల్లవల్లి రైతులకు ప్రభుత్వం పరిహారం అందజేయాలని.. లేకుంటే రైతుల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# పాటకు పట్టాభిషేకం దరువు అంజన్నకు నంది అవార్డు

● నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి ● కళా రంగానికి ఎనలేని సేవలు అందించిన అంజన్న - ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ● 'తెలంగాణ ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన అంజన్న-అంతడుపుల నాగరాజు ● నిరుద్యోగ కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న- అనుమోజ్ వెంకటేష్, కిరణ్

**కుత్బుల్లాపూర్ జనవరి 3 (వార్తాప్రభ)** తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ, దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని, నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని అన్నారు, ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు.

**తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది** తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు, దరువు అంజన్న తో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయం** గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి



ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గోపికా గీతం

(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### పంతొమ్మిదవ పాశురం:

"కుత్తు విళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్ మేల్
మెత్తెన్ర పృశయనత్తిన్ మేలేరి
కొత్తలర్ పూజ్జళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్ మార్బా ! వాయ్ తిరవాయ్
మెత్తడజ్జణ్ణినాయ్ నీ యున్మణాలనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ ఒట్టాయ్ కాణ్
యెత్తనై యేలుమ్ పిరివాట్ర గిల్లాయాల్
తత్తువ మన్రుత్తగవేలో రెమ్బావాయ్."

**వివరణ:** దీపస్తంభాల ప్రకాశం మధ్య,ఏనుగు దంతములతో అలంకరించబడినహంసపరిమళితమైన పంచశయనంపై,చల్లదనంతో, తెల్లదనంతో, మెత్తదనంతో ఆరామం చేస్తూ, తలపై పుష్పాల గుత్తులను ముడిచిన కేశపాశము గల నప్పిన్న పిరాట్టీ యొక్క వక్షోజాలపై ఆనుకొని, ఆనందముతో ఆ విశాల హృదయము గల యాదవాత్పతి విశ్రాంతి తీసుకుంటున్నారు.ఓ మలర్ మార్బా! (పుష్ప హృదయుడా!)మీరు నోరు తెరిచి మాతో మాట్లాడండి.ఆ కనురెప్పలపై కాటుకతో అలంకరించుకొనిన విశాల కన్నులగల యాదవ భామా, నప్పిన్న పిరాట్టీ!మీరు ఆ స్వామిని ఇంకా మేల్కొలపకపోవడం ఏమిటి?ఆయనకు కించిత్ మాత్రపు విరామం లేదా ఎడబాటు కూడా అనుభవం కలగకుండా,
ఆ స్వామిని మేల్కొల్పుట మీ స్వరూపానికి తగినదా.మీరు మా కోరికను తీర్చడానికి ఆయన్ని మేల్కొలపండి, మమ్ములను లోనికి అనుమతించండి.

**సందేశం:** ఈ పాశురం భక్తి, ప్రేమ, మరియు దైవానురాగాన్ని ప్రబోధిస్తుంది. 1. దైవసేవలో భాగస్వామ్యం, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందడానికి ముఖ్యమైనది. 2. భక్తుల భగవంతుని ప్రేమపై ఉన్న అచంచలమైన విశ్వాసం, ప్రార్థనలో నిబద్ధత ద్వారా వ్యక్తమవుతుంది. 3. స్వామిని మేల్కొలపడం, ఆయన దివ్య ఆశీర్వాదాన్ని పొందడం భక్తుల జీవితానికి సార్థకం.

**భక్తుల పిలుపు:** "ఓ మలర్ మార్బా, నప్పిన్న పిరాట్టీ! మా వినతి ఆలకించండి.స్వామిని మేల్కొల్పి, ఆయన దివ్య దరహాసంతో మమ్మల్ని ఆశీర్వదించండి."

ఆండాళ్ తిరువడిగలే శరణం

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండగలు



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది .దీనిలో భాగంగా శుక్రవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ "పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు"అని అన్నారు."ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి దేవి,కృష్ణవేణి,హేమలత, సుమ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను,బాలరాజు,వి.మల్లష్, మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఎస్ వి జి కళావర్షిణి మ్యూజిక్ అండ్ డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువులు సంధ్య రాణి కోసూరు శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి,మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.లిఖిత, హవీష్,కౌటిల్య వేణువు పై కమల్,బాలకృష్ణ,వరవీనా, కాలభైరవాష్టకం,శాన్వి,నిర్విజ్ఞా కీబోర్డ్ పై లింగాష్టకం,శ్రీ రామ,తేజస్వి వయోలిన్ పై అచ్యుతం వందేమాతరం మొదలైన పాటలు పలికించారు. గాత్ర కచేరి లో సరళీస్వరాలు, అంబుజా వాసిని,జంట స్వరాలూ,గణేశా,స్వరపల్లవి, స్వరజతి గోవిందాశ్రిత, అన్నమయ్య కీర్తనలు, మొదలైనవి హంసిని,జాహ్నవి, ఆర్నవి,హనుశ్రీ,యువన్, మాన్విత



మొదలైన వారు ఆలపించారు.భరతనాట్య ప్రదర్శనలో గణపతి పాలయమాం,గణేషకౌతం,వీణ పుస్తక దారిని,రామ రామ, విఙ్ఞారాజం భజే,దశావతారం అంశాలను నిర్విజ్ఞా,ఖుషి, మనస్విని,హంసిక,సమన్విత, మిధున,శ్రీనిక,రుత్విక, తరుణీ, ఆర్వీ, జోషిత,కార్తీక మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.ముఖ్యస్ అతిధులుగా సురభి వాణి మ్మెల్సీ,లక్ష్మి,ఐఏఎస్ విచ్చేసి కళాకారులకి జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు.

## మహిళల హక్కుల కోసం పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలే

### -బారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ)** :మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను,ఆమె సేవలను కొనియాడారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె నెలకొల్పారని గుర్తు చేశారు.విద్యతోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వెల్లడించారు.సామాజిక సంస్కర్తగా,రచయితగా,స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని తెలిపారు.ఆనాడే వితంతు వివాహాలు జరిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఆమె పోరాట పటిమ నేటి యువతకు ఆచరణీయమన్నారు.సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు విద్యలో రాణించాలని రవీందర్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు,బాబు మోహన్ మల్లేష్,యాదగిరి,దేవరాజ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**వలిగొండ: జనవరి 3 వార్తా ప్రభ (ప్రతినిధి)** పట్టణ కేంద్రంలో శాఖ గ్రంథాలయం లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సందర్భంగా శుక్రవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య.కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. వితంతు బ్రాహ్మణ మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీసీ సంఘం సాయిని యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామ్ చందర్,దుబ్బ దానయ్య,కొండూరు సాయి,సంగిశెట్టి క్రిస్టఫర్,పిట్టల ఆంజనేయులు,ఎస్ మధు,అశోక్,కందుల అంజయ్య,చంద్రశేఖర్,రాఘవేందర్,శ్రీకాంత్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశస్విని ఝాన్సీ రెడ్డి కి శుభాకాంక్షలు

### తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ ( టీజేఏ) జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



**తొర్రూర్ జనవరి 3 (వార్తా ప్రభ)** తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి కి శుక్రవారం వార్తా ప్రభ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ,తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతన సంవత్సరం లో ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భవిష్యత్తులో మంత్రివర్గంలో సముచిత స్థానం చేకూరాలని సురేందర్ ఆకాంక్షించారు.

## మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే. -వల్లెపు వనిత



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):** సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం మియాపూర్ ఓంకార్ నగర్ మరియు యం.ఏ.నగర్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య( ఏ.ఐ.ఎఫ్.డి.డబ్ల్యు ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అంగడి పుష్ప సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లేపు వనిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహోన్నత సంఘసంస్కర్త మహిళలకు విద్య అందాలని ప్రతి మహిళ విజ్ఞానం పెంచుకోవాలని తానే ఈ దేశానికి మొదటి ఉపాధ్యాయునిగా సేవలందించిన నాయకురాలు మహిళలు విద్యను అభ్యసించడం విజ్ఞానాన్ని పెంచుకొని ప్రజలకు ఉపయోగపడేలా వారి చదువును ఉపయోగించడమే సావిత్రిబాయి పూలేకి నిజమైన నివాళి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘము గ్రేటర్ కమిటీ సభ్యులు విమల,సుల్తానా బేగం,శివాని,లలిత,పార్వతి, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## షాబుఖారి బాబా దర్గా మంచి ఆధ్యాత్మిక కేంద్రం

### విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)



**ఇబ్రహీంపట్నం జనవరి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఈనెల 9-10-11 తేదీలలో జరిగే కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలకు ప్రత్యేక అతిధిగా హాజరవ్వాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కు ఆహ్వాన పత్రం అందజేశారు ఉర్సు మహోత్సవ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొండపల్లి దర్గా ఉరుసు మహోత్సవాలకు గత సంవత్సరం హాజరయ్యానని, చాలా బాగా ఉరుసు మహోత్సవాలు నిర్వహిస్తున్నారని, ఒక మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా కొండపల్లి దర్గాకు పేరు ఉందని, ఈ సంవత్సరం కూడా తప్పకుండా ఉరుసు మహోత్సవాలకు హాజరవుతానని, దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం ఫైజాన్, మహమ్మద్ అప్సర్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సమీవుల్లా,, భాష, షమ్స్ తబరేజ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, మస్తాన్, రసూల్, సోను తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జజనవరి 03 (వార్తా ప్రభ ప్రతినిధి)** చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎడ్ల కవిత.



**కూకట్ పల్లి,జనవరి 3(వార్తాప్రభ):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను నూతన సంవత్సరం సందర్భంగా నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎడ్ల కవిత. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 2025 లో పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే రానున్న రోజులలో జరిగే స్థానిక సంస్థలు జిహెచ్ఎంసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఎస్సై ఎంఈఓ లకు ఠాగూర్ పాఠశాల సన్మానం





**అనుమసముద్రంపేట జనవరి 2 (వార్తాప్రభ)** ఏఎస్ పేట ఎస్సై ఏ సైదులు ఎంఈఓ లు ఎం.జ్యోతి డి.సాయి ప్రసాద్ లను ఠాగూర్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓలు ఎం.జ్యోతి డి.సాయి ప్రసాద్ లకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.అలాగే ఎస్సై ఏ సైదులకు శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె దొరస్వామి రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ ఇబ్రహీంపట్నం మండల, కొండపల్లి పట్టణ అధ్యక్షులుగా జయలక్ష్మి, మాధురి





**ఇబ్రహీంపట్నం, జనవరి 3 (వార్తా ప్రభ ప్రతినిధి):-** భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలిగా పయ్యావుల జయలక్ష్మి (కేతనకొండ ఐదో వార్డు సభ్యురాలు), కొండపల్లి (మున్సిపాలిటీ) పట్టణ అధ్యక్షురాలిగా తమ్మినేని మాధురి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గొల్లపూడిలో శుక్రవారం బీజేపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. నియోజకవర్గంలోని జి.కొండూరు, విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి పట్టణ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను బీజేపీ నేతలు అభినందించారు.

# యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎం ఈ ఓ రవీందర్..



**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శుక్రవారం పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ కార్యాలయం లో మండల విద్యా శాఖ అధికారి ( ఎం ఈ ఓ )డి, రవీందర్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( యు టీ ఎఫ్) పెనుగంచిప్రోలు మండల శాఖ 2025 సంవత్సరం నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు,అలాగే ఎస్ ఎస్ పి యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగంచిప్రోలు నందు ఉపాధ్యాయినిగా పనిచేయుచున్న పి,లీల సౌజన్యంతో మండల పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు 6000 రూపాయల విలువగల సిఎల్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా యు టీ ఎ ఫ్ నాయకురాలు పి లీల మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని, ఉద్యోగులకు నూతన ప్రభుత్వం పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి ఐ ఆర్ ను ప్రకటించాలని ప్రభుత్వాన్నికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ ఫైమర్ , జనరల్ సెక్రెటరీ బి,రాములు , చాగర్ల రామారావు ,చవుగాని శ్రీనివాసరావు , యలగందు కిషోర్ , పాము నాగేశ్వరావు , బి లింగయ్య యుటిఎఫ్ సభ్యులు పాకాల పాటి ఉషా త్రివేణి పాల్గొన్నారు.

# లింగారెడ్డి పాలెం నుండి శబరిగిరికి బయలుదేరిన అయ్యప్పలు

● గోకర్ణేశ్వర దేవస్థానం వద్ద భారీ అన్న సమారాధన



**కోడూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో 40 మంది అయ్యప్ప స్వాములు శబరిగిరి అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. గ్రామంలో కొలువైయున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ గోకనేశ్వరి స్వామి దేవస్థానం వద్ద అయ్యప్పలకు ఇరుముడులు కార్యక్రమాలను గురుస్వామి చే నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, కూటమినేతల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శబరిగిరి అయ్యప్ప స్వామి దర్శనం వెళ్తున్నా అయ్యప్ప యొక్క ఆశీర్వచనాలను జనసేన నేతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య,లింగారెడ్డి పాలెం సర్పంచి యర్రం శెట్టి శ్రీ దుర్గా, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత,కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, యర్రం శెట్టి దామోదర్ రావు, కోట సుబ్బారావు, సిద్దినేని అశోక్ నాయుడు, పూతబోయన సీతారత్న సాయిబాబు, చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, కాగిత రామారావు,గళ్ళ బాల భాస్కరరావు, శ్రీ గోకనేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కడవకల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ

● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో గ్రామాలకు పునర్ వైభవం

● కోడూరు మండల జనసేన నేతల వెల్లడి



**కోడూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లోని రహదారులకు మహర్దశ వచ్చిందని మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య అన్నారు. శుక్రవారంనాడు కోడూరు గ్రామపంచాయతీ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ భవనం దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను స్థానిక జనసేన నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మరే గంగయ్య మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో గ్రామాల్లోని అన్ని అంతర్గత రోడ్లు కూడా సిసి రహదారులుగా రూపుదిద్దుకుంటున్నాయని, అవనిగడ్డ నియోజకవర్గానికి సిసి రహదారుల నిర్మాణానికి అత్యధిక నిధులను అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ తీసుకువచ్చారని గంగయ్య అన్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి నాయకత్వంలో మచిలీపట్నం పార్లమెంట్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు , మాజీ నీటి సంఘాల అధ్యక్షులు పూతబోయన సీతారత్న సాయిబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు మాజీ కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గుడిసేవ సూర్యనారాయణ జనసేన సీనియర్ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల విజయభేరి..



**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చి పోలింపియాడ్ (ఐ ఎన్ టి ఎస్ ఓ) లో సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. పూర్ణచంద్రరావు, శుక్రవారం మాట్లాడుతూ ఐ ఎన్ టి ఎస్ ఓ లో వివిధ విభాగాలకు 636 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 499 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ ఎంపిక కావటం పై హర్షం వ్యక్తం చేస్తూ, విద్యా ర్థులను అభినందించారు. నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణ దిశగా పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ చైతన్య పాఠశాల ముందుకు దూసుకు పోతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ వినోద్ కుమార్, డీన్ కౌసల్యదేవి, ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# 194వ సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 3 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హెచ్ఎం నన్నే పాముల లూథర్ పాల్ అధ్యక్షతన సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడుతూ, సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పూలే జీవిత విశేషాలను తెలుసుకోవడం ద్వారా మంచి విద్యార్థులుగా రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగు ఉపాధ్యాయురాలు ఉప్పలపాటి వెంకటేశ్వర దేవిని విద్యార్థులు అందరూ సమక్షంలో సావిత్రిబాయి పూలే అవార్డు సావిత్రిబాయి పూలే అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు పరస రాజేష్, జే పద్మ,యన్ సువర్చల దేవి, కే వెంకట కుమారి, దివి పార్థసారథి బి రాజశేఖర్, పి శ్రీలక్ష్మి, డి సునీత, డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ళరేవు హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,జనవరి 3 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న గొల్లపాలెం రాళ్ళరేవు లో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం జి చంద్రమోహన్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించారని పురుషులతో పాటు మహిళలు కూడా చదువుకుని సమసమానత్వాన్ని ఆత్మస్థైర్యాన్ని మరియు మహిళా సాధికారికతను పెంపొందించుకోవాలని సూచించటమే కాక మహిళా అభ్యుదయానికి ఎంతో కృషి సలిపారని తెలిపారు సావిత్రిబాయి పూలే ఎన్నో రచనలు చేశారని గొప్ప సంఘ సంస్కర్తగా సేవల్ని అందించారని ఆమె యొక్క సేవలు కొనియాడ దగినవని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సచివాలయం సెక్రటరీ మహిళా పోలీసు ఏఎన్ఎం ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ- తిరుపతి వందే భారత్ ట్రైన్ కు సామర్లకోటలో హాల్ట్ కల్పించాలి

● కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** త్వరలో ప్రారంభం కానున్న విశాఖపట్నం–తిరుపతి నగరాల మధ్య నడిచే వందేభారత్ ట్రైన్ కు సామర్లకోట జంక్షన్ లో హాల్ట్ కల్పించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతికి నిత్యం వేలాదిమంది భక్తులు రాకపోకలు సాగిస్తున్న దృశ్యా ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనంగా అత్యాధునిక సౌకర్యాలతో విశాఖ తిరుపతి మధ్య వందేభారత్ ట్రైన్ నడపాలని కూటమి ఎంపీలు గతంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంతో త్వరలోనే విశాఖ– తిరుపతికి మధ్య వందే భారత్ ట్రైన్ నడిపేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తుందని తెలిపారు. సామర్లకోట జంక్షన్ లో వందే భారత్ కు హాల్ట్ కల్పిస్తే కాకినాడ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి కి లేఖ రాయడం జరిగిందని, త్వరలోనే ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి హాల్ట్ కోసం విన్నవిస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# సమాజంలో ప్రతి ఆడపిల్ల చదువుకోవాలి - ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

● బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు -ఎంపీడీవో రామకృష్ణ నాయక్

● కిశోరి వికాసం-2 వాల్ పోస్టర్లు ఆవిష్కరణ





**జి.కొండూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** సమాజంలో ఆడపిల్ల ఎదుగుదలకు చదువు ఎంతో అవసరమని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివో కె.పుష్పలత ఆధ్వర్యంలో కిశోరి వికాసం–2 మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించారు. అనంతరం సిడిపివో పుష్పలత అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో లింగ వివక్ష, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఋతు స్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్యవివాహాలను అరికట్టుట, మానవ అక్రమ రవాణా, ఆత్మల రక్షణ,నైపుణ్యం ఉపాధి వంటివి అంశాలపై,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,ఏం ఎస్ కె లు, వెల్ఫేర్ అసిస్టెంట్స్,ఏ ఎన్ ఏం లు, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ బాలికలు చదువుకోనే విధంగా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని, చదువు ద్వారా కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేయాలనీ కోరారు. ఎంపీడీవో రామకృష్ణ నాయక్ సంపూర్ణ ఆహారం, తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు. అలాగే లింగ వివక్షత పై అవగాహన కల్పించారు. సిడిపివో పుష్పలత మాట్లాడుతూ ప్రతినెల మొదటి మరియు నాల్గవ శనివారం గ్రామస్థాయి లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలిని తెలియజేశారు. అనంతరం కిశోరి వికాసం–2 వాల్ పోస్టర్లు ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో మొదటి విద్యా శాఖ అధికారి పి.వి.నరసింహారావు, రెండో విద్యాశాఖ అధికారి వీరస్వామి,వెలుగు మండల ఏ పి ఏం, ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ పోటీలకు ఎల్ హెచ్ ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపిక



**మైలవరం,జనవరి 3 (వార్తాప్రభ) :** రాజస్థాన్ జైపూర్ లోని సురేష్ జ్ఞాన విహార్ విశ్వవిద్యాలయం నందు జరిగే ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బి.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతు న్న వెంకటరత్నం మరియు బిఎస్సి ద్వితీయ చదువుతున్న లీలా పద్మజ లు కృష్ణ యూనివర్సిటీ తరుపున ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి శుక్రవారం తెలిపారు. జనవరి 3 నుంచి రాజస్థాన్ లో జరిగే జాతీయ అంతర్ విశ్వ విద్యాలయ మెన్ పోటీల కు వెంకటరత్నం, అలాగే ఈనెల 6 వ తేదీ నుంచి జరిగే ఉమెన్ నెట్ బాల్ పోటీలకు లీల పద్మజ లు ఎంపికై క్రిష్ణ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. గత నెలలో నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ పోటీలలో మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి కళాశాలకు చెందిన వీరిద్దరూ ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. వీరిద్దరూ జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో కూడా ప్రతిభను కనబరచాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురినీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు

# ఆమె పిలిపే ఒక ప్రభంజనం

● దళిత బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు





**విస్సన్నపేట,జనవరి 3 (వార్తాప్రభ) :** భారతీయ సంఘసంస్కర్త మొట్టమొదటి ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్మన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే పిలిపే ఒక ప్రభంజనం అని దళిత బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆమె 194వ జయంతి ఉత్సవాల సందర్భంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలదండలు వేసే నివాళులర్పించారు. కులమత బేధాలు కచ్చితంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 18 48 వ సంవత్సరం జనవరి మొదటి తేదీన పూణేలో మొట్టమొదటగా బాలికలకు పాఠశాల ప్రారంభించారన్నారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు అస్పృశ్యులు మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటమే తమ బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఆమె సమిష్టి పోరాటం చేశారని సమాజంలోని కులతత్వం పురుషాధిక్యధోరణిలు కలిగిన చాలా మంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు అని కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మహిళా ఉపాధ్యాయులుగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించబడినట్లుగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్య ద్వారానే స్త్రీ ప్రగతి సాధ్యం -డా.కె.అప్పారావు

● ఎల్ బి ఆర్ సి ఇ లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు




**మైలవరం,జనవరి 3 (వార్తాప్రభ) :** ఆధునిక విద్య ద్వారానే స్త్రీ ప్రగతి సాధ్యపడుతుందని, మహిళల హక్కులపై అవగాహన కలిగివుండాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు అన్నారు. కళాశాలలో శుక్రవారం ఐసీసీ మరియు సహేలి గర్ల్స్ క్లబ్ అధ్వర్యం లో భారత దేశ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా అధ్యాపక సిబ్బంది సావిత్రి బాయి పూలే కి ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు దేశంలో మహిళా సంఘ సంస్కర్తల గురించి తెలియజేశారు. ఐసీసీ ఇంచార్జి ప్రెసిడింగ్ ఆఫీసర్ డా.కె. శోభారాణి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారత్ దేశంలో మహిళల హక్కు లను మెరుగుపరచడంలో ముఖ్య పాత్రా పోషించారని తెలిపారు. సహేలి క్లబ్ కోఆర్డినేటర్ డా.కె.రాణి రుద్రమదేవి మాట్లాడుతూ అణగారిన వర్గాలను విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడం ఆమె ప్రధాన లక్ష్యంగా జీవించారాని కొనియాడారు. సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకొని విద్యార్థిను లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఇంచార్జి ప్రెసిడింగ్ ఆఫీసర్ డా.కె.శోభారాణి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గాను మరియు ఈ కార్యక్రమా నికి కోర్డినేటర్స్ గా బి.ఉదయ లక్ష్మి, బి.కమల ప్రియా,కె. శ్రీదేవి వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో ఇతర సహేలి కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 194 వ జయంతి



**కంచికచర్ల,జనవరి 3 (వార్తాప్రభ) :** మాత సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం కంచికచర్ల లో తంగిరాల సోని ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా మాత సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి , రచయిత తంగిరాల సోని మాట్లాడుతూ శూద్ర, అతి శూద్రులకు స్వతంత్ర్యం రాకపూర్వమే ఈదేశంలో ప్రతి ఒక్కరికి విద్యకోసం , జ్యోతిరావు పూలేతో కలిసి ఆమే కృషి చేసారని , వితంతువులకు పురుడు పోసి ,అతి శూద్రులకు ,పాఠశాలలు తెరిపించి , సొంత గృహంలోనే బావి తీయించి వారికి నీళ్ళు అందించారని , సావిత్రి బాయి పూలే , జ్యోతిరావు పూలే చేసిన సేవలకు భారతరత్న కూడా తక్కవే అని చెప్పారు. ఉద్యమ నాయకులు కర్ల రవికుమార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితమే పోరాటమని ఆమే అడుగుజాడల్లో ఇప్పుడు ప్రతి ఒక్కరు నడవాలని , అంబేద్కర్ మహశయునికి స్ఫూర్తి వారే అని తెలియజేసారు. పిల్లి.స్వామిదాసు ,కొండ రత్నరాజు ,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జం భూషణం ,గల్లా పుల్లారావు , చింతపల్లి ఆంజనేయులు , యాదాల క్రీస్తు రాజు ,జంగా ప్రభాకరరావు చింతపల్లి మురళీకృష్ణ , కోదాటి మన్మధరావు , తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం కోర్టులో ఐఏఎల్ డైరీ ఆవిష్కరణ





**మైలవరం,జనవరి 3 (వార్తాప్రభ) :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐ ఏ ఎల్ ) 2025 కోర్టు డైరీ, క్యాలెండర్ లను మైలవరం కోర్టులో మైలవరం జూనియర్ జడ్జి ఎం.శైలజ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు ఏడి ప్రసాద్,టి కిషోర్ అలాగే బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి.పద్మశ్రీ, ఎం.ఆంజనేయులు, ఏపీపీ బి. కృష్ణ కిషోర్, ఏ జి పి పివి సాంబశివరావు, న్యాయవాదులు ఎం. శరత్ బాబు ,పి.రవి కిషోర్, బి.దినేష్, ఎం.తనూజ్, పసుపులేటి సుజిని తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్స్ సమావేశం..



**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధి లోని గ్రామల ఎన్ఆర్జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో సాధారణ సమావేశం ఎంపీపీ మార్కపుడి గాంధీ నిర్వహించారు.

# అంగన్వాడీ లో చిన్నారులకు అన్న ప్రసన్న..



**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని కొనకంచి గ్రామం లో చిల్ల కల్లు ఐసిడిఎస్ అధికారిణి లక్ష్మి భార్గవి ఆదేశాలు మేరకు సూపర్ వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం కొణకంచి అంగన్వాడి కేంద్రం 1 లో చిన్నారులు సమీర్, మేదాన్ష్ లకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి ఆరు నెలలు దాటిన తర్వాత తల్లి పాలు కొనసాగిస్తూ తేలికగా జీర్ణమయ్యే ద్రవ, గుజ్జు పదార్థములను పెట్టాలని సంవత్సరము నిండే సరికి పెద్ద వారు తినే ఆహారం తినేటట్లు అలవాటు చేయాలని ఈ వయస్సు లో పిల్లలకి నాలుక పై రుచి మొగ్గలు పెరుగు తాయని తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి, లక్ష్మి కుమారి, నారాయణమ్మ, నాగరాజ కుమారి, ఆయా జానకి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సి పి ఎం జిల్లా మహాసభ కు వెళ్తున్న కామ్రేడ్స్..



**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** తిరువూరు లో శుక్రవారం జరుగుతున్న సి పి యం, పార్టీ 25 వ జిల్లా మహాసభ సందర్భంగా పెనుగంచిపోలు మండలం నుండి సిపిఎం అధ్యక్షుడు గురవయ్య, సి ఐ టి యు మండల కార్యదర్శి దారా నాగేశ్వరావు, ధనమ్మ , తురక,కొండలు ,సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదర్శనీయం సావిత్రి బాయి:కౌడా చైర్మన్ తుమ్మల బాబు




**కాకినాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** సావిత్రిబాయి పూలే తెలుగు మహిళలందరికీ ఆదర్శనం అని కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. కాకినాడ నగరం శ్రీమతి ఫైండా సత్తిరాజు నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శనశాలలో పాల్గొని మాట్లాడారు. సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి అవగాహన నేర్చుకుని సైన్ సంఘంలో రాణించినట్లయితే ఎంతో మంది శాస్త్రవేత్తలు మన దేశానికి పేరు తెచ్చే విధంగా పనిచేశారని వాళ్ళని ఆదర్శంగా తీసుకుని మీరు కూడా మీ పాఠశాలకు ఉన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా నడుచుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లాస్థాయి వైద్య విజ్ఞాన ప్రదర్శన శాలలు ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన పరికరాలను అలాగే ఎగ్జిబిషన్ పరిశీలించారు.

## హైందవ శంఖారావానికి తరలిరండి



**పెదన ,జనవరి 3 (వార్తాప్రభ) :** ఈనెల 5వ తేదీన కేసరపల్లి వద్ద జరిగే హైందవ శంఖారావానికి తరలిరావాలని విశ్వహిందూ పరిషత్తు ప్రతినిధులు హిందూ బంధువులను ఆహ్వానిస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం నాడు పెదన మండలంలోని పెనుమల్లి గ్రామంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణా ఏలూరు జిల్లాల ఇన్చార్జి బండారు సత్యనారాయణ పెదన ప్రాంత ప్రతినిధి కాట్రగడ్డ నాగరాజు ఇంటింటికి తిరిగి ఆహ్వానాలను అందజేశారు. హైందవ శంఖారావం భారీ బహిరంగసభకు తప్పకుండా రావాలని జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదులను ఆహ్వానించారు.

## ప్రమాదాలు జరగ కుండా క్రాస్ రోడ్లు వద్ద భారీ గేట్లు ఏర్పాట్లు..




**పెనుగంచిప్రోలు, జనవరి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని హైవే రోడ్డు అయిన తోట చర్ల,నవాబుపేట,కొనకంచి,క్రాస్ రోడ్ల వద్ద ప్రమాదాలుజరుగుతుండడంతో గమనించి విజయవాడ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు, నందిగామ డివిజన్ ఏసీపి తిలక్ సూచనలు మేరకు సిఐ వెంకటేశ్వర రావు, ఆధ్వర్యంలో భారీ గేట్లను ఏర్పాటు చేశారు,తోటచర్ల ,నవాబుపేట ,మరియు కొనకంచి, క్రాస్ రోడ్డు కావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటంతో మూడు చోట్ల కూడా డ్రమ్స్ పెట్టి రేడియం స్టిక్కర్లను అమర్చడం జరిగింది,గో స్లో స్టాప్ అని పేర్లు రాసి పోలీస్ వారి హెచ్చరిక పెట్టటం జరిగింది ప్రమాదాలకు ఎక్కువగా గురికాకుండా సుమారు ఈ మూడు క్రాస్ రోడ్లలో 40 నుంచి 50 వరకు భారీ గేట్లను ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్సై ఎం ఎస్ కె అర్జున్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## ఘన సన్మానం



**మైలవరం,జనవరి 3 (వార్తాప్రభ) :** పదోన్నతి పై త్వరలో మైలవరం నుంచి వెళుతున్న మండల తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభ మందిరంలో శుక్రవారం ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి,ఎంపీడీవో పి.అనురాధ, పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు ఘనంగా సన్మానించారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన చంద్రబాబు



**విజయవాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్ ను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అలాగే నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు , కార్యదర్శి కె చిరంజీవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితో పలు సమస్యలు గురించి విన్నవించగా త్వరలో మీ సమస్యలు తీరుస్తానని తెలిపారు. అలాగే చీఫ్ సెక్రటరీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి సభ్యుల సమస్యలపై విన్నవించారు. అందులో ప్రధానంగా కొత్త వాహనము కొనుగోలు గురించి, ఉన్న వాహనాల మరమత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా అవుట్ సోర్స్ డ్రైవర్లకు జీతాలు సరిపోలేదని, చాలీ చాలని జీతాలతో కుటుంబాలు సతమతమవుతున్నాయని, వారిని తక్షణమే రెగ్యులర్ బేసిక్ ఇచ్చి వారి సర్వీసులను ప్రభుత్వ సర్వీసులుగా పరిగణించాలని కోరారు. మంత్రులతో పాటు పలువురు ఐఏఎస్ అధికారులను, సిఎం పేషీలోని ముద్దాడ రవిచంద్ర ని సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని కలిసి సమస్యలపై విన్నవించారు. ముఖ్యంగా కమర్షియల్ శాఖ డ్రైవర్లను బలవంతంగా రివర్స్ను ద్వారా అటెండర్లుగా మార్చిన వారిని తిరిగి డ్రైవర్లుగా యధావిధిగా కొనసాగించాలని మనవి చేయగా అందుకు సానుకూలంగా స్పందించడమే కాకుండా అవుట్ సోర్స్ డ్రైవర్ల విషయంలో తగు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని అందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్స్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై. నాగేశ్వరరావు, పామర్తి నాగరాజు,రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ అండ్ కాంట్రాక్టు డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఈడుపుగంటి మోహనరావు, మాధవ్, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.వీరి వెంట చిన్నయ్య, పాపారావు గారు పాల్గొన్నారు.

## జ్యోతి సావిత్రబాయ్ పూలే చదువుల తల్లి..

- సరస్వతి దేవికె విద్యా నేర్పిన దేవత
- గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం,జనవరి 3 (వార్తాప్రభ) :** జ్యోతి సావిత్రాబాయి పూలే జయంతిని గన్నవరం రాయినగర్ లోని జడ్పీటీసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మొదట ఆమే ఫొటోకి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంత్రం ఆమే మాట్లాడుతూ బ్రిటీషు ప్రభుత్వము నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను 1947 తర్వాత పొందిన అనేక దేశాలు అక్షరాస్యతలో భారతదేశం కంటే ముందంజలో ఉన్నాయి. అన్నారు.మన దేశంలో మహిళలు చదువు కోవటానికి వీలు లేదు అటువంటి పరిస్థితిలో జ్యోతిరావ్ పూలే సావిత్రి బాయికి మొదట చదువు నేర్పి ఆమే ద్వారా స్త్రీలందరికి విద్యానేర్పించిన మహా త్యాగ మూర్తి.అని ఆమే అన్నారు. భారత దేశంలోని పౌరులకు అందవలసిన విద్య, ఆస్తి, ఆయుధం కొంతమందికి మాత్రమే పరిమితం చేసి ప్రధానంగా మహిళలకు విద్యకు శాశ్వతంగా దూరం చేయటం అనేది సాంస్కృతిక పరంగా జరిగింది అన్నారు.ఈ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే బుద్దుడు మొదలు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ వరకు విద్య, ఆయుధం, ఆస్తి, తిరిగి పొందటానికి నిరంతరంగా కృషి చేశారు. అందులో భాగంగానే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రీబాయి పూలేని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా తయారు చేయటం అనేది ఈ ఆధునిక భారతదేశ చరిత్రలో ఒక పెద్ద చారిత్రాత్మకమైన ఘటన అని అన్నారు.మహిళలు చదువుకున్న తరువాత ప్రపంచంలో మనదేశం కూడా అభివృద్ధి సాధించిందని అన్నారు.చదువు వలెనే ప్రతి కుటుంబం గాని, దేశం గాని అభివృద్ధి అవటానికి అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉయ్యూరు పద్మ, కునాపెరెడ్డి,రజిని,ఇదా పద్మ, నేతల మేరీ,కలపాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**హైదరాబాద్,జనవరి 3 (వార్తాప్రభ) :** శేరి లింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళ అధ్యాపకురాలు సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలను మియాపూర్ ఆల్విన్ కాలనీ అడ్వకేట్ కార్యాలయంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , లింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బీసీ కన్వీనర్ ఒంగోరు శ్రీనివాస్ యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ హాజరై లు సావిత్రిబాయి పూలే అమర్ హై... సావిత్రిబాయి ఆశయాలను, మాహత్మ పూలే ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలతో వేడుకలను కొనసాగించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలదండలు వేసి పూలతో సత్కరించి జ్ఞాపకం చేసుకున్నారు. సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి కృష్ణ కిరణ్ యాదవ్ శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ తిరుపతి ,శివ యాదవ్ ,చారి మరియు అభిమానులు పెద్దలు బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ను స్మరించుకుంటూ గొప్ప వ్యక్తిత్వం గల సామాజిక స్పృహ కలిగిన మహిళ మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఆమె చేసిన సేవలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఆ కాలంలో మహిళలకు విద్య లేని సమయంలో కూడా బాలికల పాఠశాలను స్థాపించి మహిళలకు బాలికలకు విద్య అందించారని కొనియాడారు భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడగులో అడుగు వేస్తూ ఆయన వెంట పేదలకు దీనులకు సమాజ సేవ చేస్తూ కాలం గడిపారని, వారి అడుగుజాడల్లో మనం నడిచి అందరికీ సేవ చేయాలని, 90 శాతం ఉన్న మనం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ స్ఫూర్తిని అధికారమే అని, లక్ష్యంగా ఐకమత్యంతో పోరాటం తో ముందుకు వెళ్దామని బీసీ నాయకులకు కార్యకర్తలకు బీసీ లందరికీ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నుండి ఉద్యమాన్ని ప్రారంభించి మొట్టమొదట పాత పది జిల్లాలకు అధ్యక్షులుగా నియమించి పోరాటం చేద్దామని అధికారం సాధిద్దామని అందరూ మనం ఏకమవుదామని సంఘాలకు నాయకులకు అభిమానులకు బీసీల అందరికీ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి కన్వీనర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ యాదవ్ తమ సందేశంలో సావిత్రిబాయి పూలే గొప్ప మహిళా అని ఆమె చేసిన సామాజిక సేవ మహిళలకు విద్య వ్యాప్తి గురించి కొనియాడారు మ-ఖ్యంగా మహాత్మా పూలే కి సహకరిస్తూ జనాలు ఎంత ఎదురు తిరిగినా అన్ని కష్టాలకు ఓర్చి బాలికల పాఠశాలు ఏర్పాటు చేసి మహిళలకు బాలికలకు విద్య వ్యాప్తి చెందే విధంగా ఆమె సేవ చేశారని గుర్తుకు తెచ్చుకున్నారు అదేవిధంగా నేటి సమాజంలో కేవలం అగ్రవర్ణాల వాళ్లే తమ అధికారం నిలుపుకుంటూ పెత్తనంతో బీసీలకు అన్యాయం చేస్తున్నారని దానికి ప్రణాళిక ప్రకారం మనం ముందుకెళ్లి మనం రాజ్యాధికారమే లక్ష్యంగా ఐకమత్యంతో పోరాటం చేద్దాం మీ వెంట నేనుంటాను శేరిలింగంపల్లి నుండి మనం మొదలుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా మనం పని చేద్దామని బీసీలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా అగ్రవర్ణాల పెత్తనాన్ని మనం ఎదిరి ంచక తప్పదని అదేవిధంగా బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని మనమందరం కలిసి ఐకమత్యంతో ఏకమై పోరాటం చేద్దామని శ్రీనివాస్ యాదవ్ బీసీలకు పిలుపునిచ్చారు. అంతకుముందు శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు తమ ఉపన్యాసంలో సావిత్రిబాయి పూలే యొక్క వేడుకలను మనం జరుపుకుంటున్నమని , ఇంతటితో ఆగక పోరాటం ద్వారా మనం అధికారం తెచ్చుకుందాం అన్నారు. రేపు జరగబోయే స్థానిక ఎన్నికలు గ్రామ వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపిటీసీ జెడ్పిటిసి మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ కార్పొరేటర్ కార్పొరేషన్ చైర్మన్ కూడా పోటీపడి మనకు గెలుచుకోక తప్పదని మన బీసీలందరూ పోటీ చేయడానికి ముందుకు రావాలని, అదే రకంగా మనము రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దామన్నారు. అది శేరిలింగంపల్లి నుండి ప్రారంభం కావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వారికి మరియు యువజనలకు మహిళలకు సంఘాల నాయకులకు బీసీలకు అందరికీ పిలుపునిచ్చారు తమ అధ్యక్ష ఉపన్యాసంలో ఈ ఒక్క ప్రోగ్రాం తో మనం సరిపెట్టుకోకుండా మహాత్మ పూలేని సావిత్రిబాయి పూలే ద్వారా మనకు వచ్చిన ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ పోరాటం చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ అందరిని కలుపుకొని రాజ్యాధికారం దిశగా పోరాటం చేస్తూ ముందుకెళ్దామని బీసీలకు పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆమె మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు భర్తతో పాటు సామాజిక సేవ ముఖ్యంగా మహిళలకు చైతన్య పరచడం విద్య వ్యాప్తి విధానంలో ఆమె ముందుకు నడిచారు అగ్రవర్ణాల వాళ్ళ ఎంత కష్టపెట్టిన గేలిచేసిన అన్నిటిని తట్టుకొని సావిత్రిబాయి పూలే గారు బాలికల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మహిళలకు కూడా విద్య తప్పనిసరి ఉండాలని చైతన్యంతో మహిళలందరూ ముందుకు రావాలి తమ తమ బాలికలను కూడా పాఠశాలల్లో చేర్పించి విద్యా బోధన చేయాలని సావిత్రిబాయి పూలే అందరికి ఉద్బోధించారు . మహాత్మా పూలే తో సమాజ సేవలో ఉంటూ ఒక మహారాష్ట్రకే కాకుండా దేశవ్యాప్తంగా బీసీ చైతన్య యాత్ర చేస్తూ మహిళలకు విద్య అత్యవసరమని బాలికల పాఠశాలను నెలకొల్పుతూ పురుషులతో పాటు బాలురతో పాటు మహిళలకు బాలికలు కూడా విద్యాబోధన ఉండాలని ఎన్నో పోరాటాలు చేసి బాలికల పాఠశాలలో నెలకొల్పడం జరిగింది. దళిత బస్తీల్లో బాలికల పాఠశాలను స్థాపించి విద్యాబోధన చేస్తూ ఎన్నో సేవలు చేయడం కూడా జరిగింది సావిత్రిబాయి పూలే సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జ్ఞాపకార్థం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం కూడా జరిగింది. ధన్యవాదాలు మేము ఏదో చిన్నచిన్న కోరికలు తీరినంత మాత్రాన ....ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరినీ కలుపుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేద్దామని అదేవిధంగా ఉద్యమ రూపంలో ఉధృతంగా ముందుకెళితే తప్ప మనకు అడుక్కుంటే అధికారం ఎవరు ఇవ్వరు అందుకని దయచేసి బీసీలందరూ ఏకం కావాలని మన ఐకమత్యమే మనకు బలం మన ఓట్లు మనం వేసుకుంటే మనకి అధికారం వస్తుంది. ఈ అగ్రవర్ణాల వాళ్ళు సామాజికంగా గాని ఆర్థికంగా గాని రాజకీయంగా గాని ఏ విధమైన న్యాయం మనకు చేయరు ఏదో సంక్షేమ ఫలాలు మీకు అందిస్తున్నామని ఉచితల పేరుతో ప్రత్యేకించి కొత్త కొత్త టెక్నికల్ వ్యవహారాలతో అధికారం వాళ్లే నిలుపుకుంటున్నారు బీసీ నాయకుల్లారా ఏకంకండి బీసీ నాయకుల్లారా చైతన్యం తెచ్చుకోండి బీసీలకు మోసం జరుగుతుంది అన్యాయం జరుగుతుంది ఎంగిలి మెతుకులకు మనం ఆశపడితే బీసీలకు అధికారం రాదు డబ్బుల కోసం పదవుల కోసం మీరు ఆశ పడరాదు మనమందరు ఏకమైతే మనదే అధికారం మీరు బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరికీ పేదవాళ్లకు న్యాయం చేయాలని తెలియజేసుకుంటూ ఈ పోరాటంలో కార్యకర్తలు అభిమానులు పెద్దలు సంఘాలు మరియు బీసీలందరూ ఏకమై ఐకమత్యంతో పోరాటం చేయాలని పిలుపునిస్తూ సందేశం ముగించారు ఈ సమావేశంలో శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ తిరుపతి మరియు సత్యనారాయణ యాదవ్ పెద్దలు చాలామంది ప్రసంగించడం జరిగింది ఆర్కే సాయన్న ముదిరాజ్ గారి వందన సమర్పణతో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుక సమావేశం ముగిసింది. సావిత్రిబాయి పూలే వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు తిరుపతి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సత్యనారాయణ యాదవ్ గోపాల్ యాదవ్ చారి మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొని సమావేశం విజయవంతం చేయడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సింహాద్రి పరామర్శ



**కోడూరు, జనవరి 3 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని నక్కవాని దారి గ్రామంలో గత కొద్దిరోజులు కిందట అగ్నిప్రమాదంలో సర్వసం కోల్పోయిన అప్పి కట్ల ఆంజనేయులు కుటుంబాన్ని శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే ,వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. **వరికుప్పలను దగ్ధం చేయడంహేయమైన చర్య:** నక్కవానిదారి గ్రామంలో వరి కుప్పులు దగ్ధ ం చేయడం హేయమైన చర్య అని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఈ విధంగా దగ్ధం చేయడం బాధాకరమని సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం నాడు వరికుప్పలు దగ్ధమైన బాధిత రైతు అప్పికట్ల సుబ్బారావును సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపిటిసి సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు బడే గంగాధర్ రావు, బడే సూర్యనారాయణ, బందే నాగరాజు, అప్పికట్ల చలపతిరావు, మారిశెట్టి వీరబాబు తో పాటు పలువురు ఉన్నారు.

## బిజెపి నందివాడ మండల అధ్యక్షుడిగా రాంప్రసాద్ నియామకం..



**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు ఆధ్వర్యంలో నందివాడ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులుగా వాసుపల్లి రాంప్రసాద్ రెండవసారి ఏకగ్రీకంగా ఎన్నిక చేసిన రాష్ట్ర పార్టీ నేతలు.. అలాగే గత కాలంలో కూడ వాసుపల్లి రాంప్రసాద్ ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్నో అందించడం జరిగింది. సుమారు 3000 సభ్యత్వాలతో పాటు పోలింగ్ బూత్ అధ్యక్షులు కూడ నియమించారు. నందివాడ మండలంలో బిజెపి అంటే ఏమిటో తెలియని పరిస్థితుల్లో అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రస్తుతం ప్రతి గ్రామం నుండి 70 మంది చొప్పున బిజెపి కార్యకర్తలు ఉండడం పట్ల జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ నాయకులు మరియు రాష్ట్ర పార్టీ నాయకులు రాంప్రసాద్ ని అభినందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చేదుర్తిపాడు సర్పంచ్ అలాగే పలువురు బిజెపి నాయకులతో పాటు మండల కమిటీ నాయకులు కూడ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గ్రంథాలయ ఉద్యోగుల సంఘ నేతల ప్రమాణ స్వీకారం..



**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** శుక్రవారం ఉదయం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం విజయవాడ, గాంధీ నగర్ లోని ఎన్జీవో హోం నందు నిర్వహించారు. ఈ క్రమం లో స్థానిక ఎన్జీవో నాయకులు కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ లను కలిసి చిరు సత్కారం చేయడమైనది. వారికి నూతన గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కమిటీని పరిచయం చేసి.. గ్రంథాలయ ఉద్యోగుల చిరకాల కోరిక 010 పద్దు ద్వారా జీతాలు & ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెమ్యూనరేషన్ పెంపు.. పెన్షన్ పిఆర్సి అరియర్స్ గురించి ఇతర ఉద్యోగ సమస్యలు వారి దృష్టికి తెచ్చారు. ఏపిఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శివారెడ్డి, సాగర్ లు సానుకూలంగా స్పందిస్తూ సాధిద్దామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీరం వెంకటరమణ, గౌరవాధ్యక్షులు డా. కళ్ళేపల్లి మధుసూదన రాజు, రాష్ట్ర సంఘం పూర్వ అధ్యక్షులు కోన దేవదాసు, జిల్లా కార్యదర్శి కె. రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు ఐ వి వి రామారావు, ట్రెజరర్ డి.వి. నాగ రవి, వైస్ ప్రెసిడెంట్లు పి సంపత్ కుమార్, షేక్ మస్తాన్ వలి, ఎం సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు బీ రమణి, జాయింట్ సెక్రటరీలు ఎస్. నాగేశ్వరరావు, డి. నాగేశ్వరరావు, వి. విజయ కృష్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రమేష్, ఏ. ప్రసన్నకుమారి, సయ్యద్ అహ్మద్, జే. శ్రీలత మహిళా కార్యదర్శిలు వై. ధనలక్ష్మి, టి.కృష్ణకుమారి, సిఇ.సి మెంబర్స్ డి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఐ.చంద్రశేఖర్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు బి.సి.సంఘం ఘననివాళి..



**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** దేశంలో లక్షలాదిమంది మహిళలు చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కారణమని రాష్ట్ర బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు రావులకోల్లు వెంకట మల్లేశ్వరరావు అన్నారు. మెయిన్ రోడ్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చదువు సేవ సాహిత్యం అనే మూడు రత్నాలను అందించారని కొనియాడారు. ముఖ్యఅతిథిగా మండలి హనుమంతరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సాంఘిక విప్లవకారిని మహిళా జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కి దేశం తరపున గౌరవ బిరుదులు ఇవ్వాలని చెప్పారు. బీసీ సంఘ నాయకులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, చింతలూరి సత్యనారాయణ, ఎస్.కె. సయ్యద్, బోయిన సోమశేఖర రావు, చింతాడ నాగూర్, కల్వకుంట శ్రీనివాసరావు, నగేష్, పోతురాజు దుర్గాప్రసాద్, దొండపాటి వెంకటకృష్ణారావు, కెవిఎస్ ప్రసాద్, టీవీ రమణ కుమార్, ఎం ఆర్ మోహన్ రావు, నున్న గణేష్ బాబు, మాదాసు వెంకట లక్ష్మి, పీత సుబ్బారావు, మున్నంగి నాంచారయ్య లు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించి ప్రసంగించినారు.

## బిజేపి గుడివాడ అధ్యక్షులుగా కె.కె.డి ప్రసాద్, ఆర్.కే.ల ఎన్నిక..



**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** శుక్రవారం భారతీయ జనతా పార్టీ గుడివాడ నియోజకవర్గం నూతన అధ్యక్షుల ఎన్నికల నిర్వహణ కార్యక్రమం స్థానిక ఎన్జీవో హోం నందు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు భారత జెండా పార్టీ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన సభకు ముఖ్యఅతిథిగా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు, సభాధ్యక్షులుగా పట్టణ బిజెపి అధ్యక్షులు యెర్ర పోతు అర్జున్, అతిథులుగా పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఉప్పాల రాము మరియు అంగడాల సతీష్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి శలం కాయల లీల కుమారి గుడివాడ అసెంబ్లీ కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు రూరల్ మండల అధ్యక్షులు శీలం శంకర్రావు తదితరులు హాజరు అయినారు. ఎన్నిక ప్రక్రియ అనంతరం గుడివాడ పట్టణం బిజెపి పార్టీ సౌలభ్యం దృష్ట్యా గుడివాడ పట్టణాన్ని రెండు జోన్లుగా విభజించి ఇద్దరు అధ్యక్షుల్ని ఎన్నుకోవడం జరిగింది. వన్ టౌన్ ఏరియా అధ్యక్షులుగా కెకెడి ప్రసాద్, టూ టౌన్ ఏరియా అధ్యక్షులుగా మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.), నందివాడ మండలం అధ్యక్షులుగా వాసుపల్లి రాంప్రసాద్, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షులుగా బి.ఆర్ మాణిక్యం ప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు పల్లపోతు మురళీ, మాకాని జనార్ధన్, గానుగుల రాజా, కొత్త కిరణ్, చందు ఆంజనేయులు, మచ్చ చంటి పెను మోతు వంశీ చింతపల్లి రాంబాబు పోలాసి సాయి రమేష్ రాజేంద్రప్రసాద్ భారతీయ జనతా పార్టీ మహిళా నాయకురాలు బోనం గోపిక అగ్గోళ్ళ రీటా రుద్రపాటి హంసరేఖ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి గుడివాడ రోటరీ సేవలు అభినందనీయం.. ఎమ్మీఓ బాలాజీ

- 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన గుడివాడ రోటరీ..




**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ పుస్తకాలను గుడివాడ రోటరీ క్లబ్ చే ఉచితంగా పంపిణీ చేయడమైనది. మోటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంగాధరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు పర్నాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ రాష్ట్రంలోని నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయించబడిందని, ఈ పుస్తకాన్ని ఉపయోగించుకుని మీరు మంచి ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నానని అలాగే పుస్తకాలను మండల వ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న గుడివాడ రోటరీ క్లబ్ ను అభినందిస్తున్నానని తెలియజేశారు. అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ గుడివాడ రోటరీ క్లబ్ చేసే అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించడానికి గాను ఈ పుస్తకాలను మీకు అందజేస్తున్నామని మీరు వీటిని ఉపయోగించుకుని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో క్లబ్ బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ ఛైర్ కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వాధ్యక్షులు ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎం.రమణమూర్తి, ఎ.మహదేవ దేశాయ్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, బి.ఎస్.నాగేశ్వరరావు, ఆర్.రాజా, ఎన్.నాగమణి మరియు ఉపాధ్యాయులు, రొటేరియన్లు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188